



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం

శ్రీ సత్యసాయి

ఆదివారం, 23 నవంబర్ 2025

పేజీలు 15





## పుట్టపర్తి విమానాశ్రయంలో
# రాష్ట్రపతి ద్రౌపతి ముర్మూకు వీడ్కోలు

**- పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు**

పుట్టపర్తి మేజర్ న్యూస్: రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ కు పుట్టపర్తి విమానాశ్రయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వీడ్కోలు వీడ్కోలు పలికారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై జయంతోత్సవాలలో పాల్గొన్నారు. ఉదయం 10: 37 గంటలకు పుట్టపర్తికి చేరుకున్న రాష్ట్రపతి వివిధ కార్యక్రమంలో పాల్గొని ఒంటిగంటకు ఢిల్లీకి తిరుగు ప్రయాణమైన రాష్ట్రపతి ద్రౌపది ముర్మూకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోపాటు రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు పుట్టపర్తి విమానాశ్రయంలో రాష్ట్రపతికి వీడ్కోలు పలికారు.



















## విద్యార్థులకు మానసిక ఎదుగుదలపై అవగాహన

### ఐసిడిసి సిడిపిఓ శ్రీదేవి



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండలంలోని శివరాంపేట అంగన్వాడి కేంద్రంలో శనివారం విద్యార్థుల మానసిక ఎదుగుదలపై అవగాహన కల్పించిన ఐసిడిసి సిడిపిఓ శ్రీదేవి, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,, చిన్నపిల్లలలో మానసిక ఎదుగుదలకు తీసుకోవలసినటువంటి ఆహారం గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు, భాష నైపుణ్యం, పిల్లల్లో పెంపొందడానికి కొన్ని రకాల యాక్టివిటీస్ పిల్లలకు నేర్పించారు, పిల్లల యొక్క హక్కుల గురించి తెలిపారు, అలాగే బాలవివాహాల గురించి ఎవరైతే 18 సంవత్సరాల లోపు పిల్లలకు వివాహాలు చేసినట్లయితే లక్ష రూపాయలు జరిమానా మూడు సంవత్సరాలు జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. కావున బాల్య వివాహాలు ఎవరు ప్రోత్సహించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసి సిడిపిఓ శ్రీదేవి, కోఆర్డినేటర్ రామ్మోహన్, అంగన్వాడి టీచర్ శ్యామల, అంగన్వాడి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కుష్టువ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండండి

### ప్రభుత్వ వైద్యాధికారి సోమేశ్ కుమార్



కుందుర్పి, మేజర్ న్యూస్ : కుష్టువ్యాధి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ వైద్యాధికారి సోమేశ్ కుమార్ పేర్కొన్నారు. చాలా ప్రాంతాల్లో కుష్టి వ్యాధి ప్రారంభమైందని వ్యాధిపట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎనుములదొడ్డి ప్రభుత్వ వైద్యాధికారి సోమేశ్ కుమార్ తెలిపారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో ఈ నెల17 నుండి స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని గ్రామాలలో వైద్యసిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వేచేస్తున్నారని ఈ సర్వే ఈ నెల 30 వరకు కొనసాగుతుందన్నారు. కుష్టువ్యాధి మైకోబ్యాక్టీరియం, లేప్రేఅను బ్యాక్టీరియా వలన వస్తుందని ఈక్రిములు తుమ్మడం వలన దగ్గడం వలన వ్యాప్తి చెందుతాయని ఈ వ్యాధి లక్షణాలు బయటపడెందుకు 3నుండి 5 ఏళ్ళ సమయం పట్టవచ్చుని కుష్టువ్యాధి చిహ్నములు లక్షణాల కోసం స్వీయ పరీక్ష ల ద్వారా తెలుసుకోవచ్చని ప్రజలకు తెలియజేశారు. శరీరంపై స్పర్శలేని మచ్చలు చర్మంపై రాగిరంగు మచ్చలు పొడలులావుగా మారిన నొప్పితో కూడిన నరములు కాళ్లు, చేతుల కండరాలలో బలహీనత చేతులు, పాదాలు నరములలో తిమ్మిర్లుగా అనిపించడం నొప్పిగా అనిపించని పుండ్లు చేతులలో పాదాలలో ఉండటం కళ్ళు పూర్తిగా మూసుకోలేకపోవడం చెవి తమ్మెలు మందంగా మారిపోవడం చర్మము పై చెవి తమ్మెళ్ళపై బుడిపెలు ఉండటం గుర్తించి నివారణకు చికిత్స అందించి ఉచితంగా మందులు అందివ్వడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## నూతన ఆరోగ్య కేంద్రం కిటికీల అద్దాలు ధ్వంసం




బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం దర్గా హొన్నూర్ గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం కిటికీలకు చెందిన అద్దాలను పూర్తిగా ధ్వంసం చేశారు. వైయస్సార్సీపి ప్రభుత్వం హయాంలో నిర్మాణం చేపట్టిన ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం రూ.1కోటి 50 లక్షలు వ్యయంతో నిర్మాణం చేపట్టారు. ఈ నిర్మాణం చేపట్టి దాదాపు నాలుగు సంవత్సరాలు గడిచిపోతున్నప్పటికీ ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. దీంతో ఆరోగ్య కేంద్రం తాగుబోతులకు నిలయంగా మారిపోయింది. ఆసుపత్రి ప్రాంగణం చుట్టూ చెత్తాచెదర పేరుకుపోయి దుర్వాసన కంపు కొడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన కిటికీలు అద్దాలు పూర్తిగా ధ్వంసం చేశారు. ఈ ప్రభుత్వమైనా జోక్యం చేసుకొని వెంటనే ప్రారంభోత్సవం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## రైతులకు ప్రభుత్వం కనీస ధర ప్రకటించినాకొనే నాథుడే లేడు

**కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి?**

**పరిశ్రమల వల్ల పంటలు పండవు... నూరు రూపాయలకే పరిశ్రమ పరిమిషన్లు ఇస్తారా ?**

**స్త్రీ నిధి, ఐకెపి నిధులు అమరావతికి పెట్టడం కాదు**

**రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయండి**

**- మాజీ ఎంపీ తలారి రంగయ్య**



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించిన, రైతు పండించిన ధాన్యాన్ని కొనే నాథుడే లేదని మాజీ ఎంపీ తలారి రంగయ్య అన్నారు. రూరల్ పరిధిలోని బోరంపల్లి గ్రామంలో రైతులతో కలిసి, పంట పొలాలను మాజీ ఎంపీ పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని, రైతులకు ప్రభుత్వం ప్రకటించిన కనీస ధరను కూడా కొనే నాథుడే లేదని, రాష్ట్రమంతా ఇదే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులకు ప్రభుత్వం కందులకు 8000 ప్రకటిస్తే, రైతులు 6000కే ఇస్తామన్న కొనేవారే లేరని రైతులు వాపోతున్నారని మాజీ ఎంపీ అన్నారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన కనీస ధరకే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని మాజీ ఎంపీ డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో నూరు రూపాయలకు పరిశ్రమలకు పరిమిషన్లు ఇస్తారు కానీ, రైతు పండించిన పంటకు మాత్రం కనీస ధర ఇవ్వడం లేదన్నారు. పరిశ్రమల వల్ల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి కానీ, పరిశ్రమల వల్ల పంటలు పండవని మండిపడ్డారు. ఐకెపి, స్త్రీ నిధి నిధులను అమరావతికి పెట్టడం కాదు, రైతులు పండించిన పంటను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. పంటలకు కనీస ధర లేనప్పుడు, ట్రాన్స్ఫర్డ్ సబ్సిడీ ఇవ్వడానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డబ్బులు ఉపయోగించుకొని రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి మాజీ ఎంపీ విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో రైతులకు ఇబ్బంది లేకుండా కనీస ధర ప్రకటించి రైతుల నుండి, పండించిన పంటలను గత వైసిపి ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకుందన్నారు. రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా రైతులు పండించిన అరటి, మొక్కజొన్న, కందులు, తదితర పంటలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకే రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య డిమాండ్ చేశారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన ధరకు ధాన్యం కొనుగోలు చేయకపోతే, రైతు మద్దతు సభలు ఏర్పాటు చేస్తూ రైతులకు అండగా నిలబడతామని మాజీ ఎంపీ తలారి రంగయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ, ఎంపీపీ మారుతమ్మ, జడ్పిటిసి బొమ్మయ్య, సర్పంచ్ శోభారాణి, రైతులు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిరప సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి

### మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పిడి రఘునాథ్ రెడ్డి



విడపనకల్, మేజర్ న్యూస్ : ఉద్యాన పంటలు సాగు చేసే రైతులు పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే ఆశించిన దిగుబడి వస్తోందని మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ పిడి రఘునాథ్ రెడ్డి తెలిపారు. మండలంలోని పోలికి గ్రామంలో ఉద్యాన అధికారిని యామిని ఆధ్వర్యంలో మిరప రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ కార్యక్రమానికి హాజరైన పిడి రఘునాథ్ రెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం కళ్యాణదుర్గం శాస్త్రవేత్త యుగంధర్ మిరప పంటను ఆశించే నల్లి, తామర పురుగు తెగుళ్లు నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఎస్సీ ఎస్టీ రైతులకు ఉద్యాన పంటల సాగులో యాజమాన్య పద్ధతులు, ఉద్యాన శాఖ రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలపై అవగాహన కల్పించారు. బిందు సేద్యం, తుంపర సేద్యం సంబంధించి సబ్సిడీ పరికరాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది రోజా, ఉద్యాన రైతులు పాల్గొన్నారు.

## ఇంటి కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు ఇంజనీరింగ్ అసిస్టెంట్ తో యాప్ నందు సర్వే చేపించుకోవాలి



యాడికి, మేజర్ న్యూస్ : స్థలం కలిగియుండి లబ్దిదారుల పేరు మీద పట్టా, రిజిస్టర్డ్ డాక్యుమెంట్, పొసెషన్ సర్టిఫికెట్ ఉన్న వారు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద ఇంటి కొరకు అప్లై చేసుకున్న లబ్దిదారులు మీ సచివాలయం నందు పని చేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ తో యాప్ నందు ఈ నెల 30వ తేదీలోపు సర్వే చేపించుకోవాలని శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదే విధంగా లబ్దిదారులు అర్హులుగా ఉండి ఇంటి స్థలం లేని వారు ఇంటి స్థలం కోసం మరియు ఇంటి కొరకు అప్లై చేసుకోవడానికి మరియు యాప్ నందు సర్వే చేపించుకోవడానికి ఈ నెల 30వ తేదీ లోపు సంబంధిత సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీఓ శశికళ, హౌసింగ్ ఏఈ లోకేష్ కుమార్, యాడికి పంచాయితీ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, పంచాయతీ సెక్రెటరీస్, వెల్ఫేర్ అసిస్టెంట్స్, టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, రుద్రమ నాయుడు పాల్గొన్నారు.

## సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : సత్యసాయి శత జయంతి వేడుకల్లో భాగంగా పుట్టపర్తిలో సత్యసాయి కుల్వంత్ మహల్ లో జరుగుతున్న వేడుకలకు రాష్ట్రపతి దౌపతి ముర్ము, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మంత్రులు, ఎంపీలు ఎమ్మెల్యేలతో పాటు కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు సత్య సాయి బాబా మహాసమాధిని దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, నారా చంద్రబాబు నాయుడు సత్య సాయి బాబా శతజయంతి సందర్భంగా సత్య సాయి బాబా ఆధ్యాత్మిక సందేశాలను భక్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, సత్యసాయిబాబా భక్తులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : సత్యసాయి బాబా శత జయంతి వేడుకల కోసం పుట్టపర్తి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ని విమానాశ్రయంలో మంత్రులు, ఎంపీలు, సహచర ఎమ్మెల్యేలతో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కలిసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సవితమ్మ, సత్యకుమార్, ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారథి, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, దగ్గుబాటి, సింధూర రెడ్డి, బండారు శ్రావణి శ్రీ, ఎమ్మెస్ రాజు, గుమ్మనూరు జయరాం, పాల్గొన్నారు.



## పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ ధర్నా చేపట్టిన రిపోర్టర్

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : కుందుర్పి మండలానికి చెందిన వార్త రిపోర్టర్ తిమ్మప్పపై శుక్రవారం జీడిపల్లికి చెందిన గంగాధర్, ఆదినారాయణ అయ్యప్ప స్వామి మాలలో ఉన్న అతనిపై దాడి చేశారు. ఈ ఘటన సీఐ కార్యాలయం దగ్గరలో జరగడం వల్ల బాధితుడు వెంటనే కార్యాలయంలో ఉన్న సీఐని కలిసి తనపై అకారణంగా జరిగిన దాడిని గూర్చి వివరించిన రిపోర్టర్, సీఐ విచారణ చేసి కేసు నమోదు చేస్తామని తెలియజేశారు. దాడి జరిగి 24 గంటలు అయినా ముద్దాయిలను పిలిపించి విచారణ చేయకుండా పోలీసులు నిర్లక్ష్యం వహిస్తూ కాలయాపన చేస్తున్నారని శనివారం పోలీస్ కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించారు.



# శ్రామికుల తొలగింపులో అభ్యంతరాలుంటే తెలపండి

## డ్వామా పీడీ సలీం భాష

ఉరవకొండ, మేజర్ న్యూస్ : గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి ప్రజలకు అవసరమైన సేవలను గ్రామ స్థాయిలోనే అందించాలన్న లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు డ్వామా పీడీ సలీం భాష తెలిపారు. మండలంలోని చిన్న ముష్టూర్ గ్రామ సచివాలయంలో ఎంపీడీవో రవి ప్రసాద్, ఏపీవో సుజాత ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన గ్రామసభకు డ్వామా పీడీ సలీం భాష హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ శ్రామికుల ఈకేవైసీ లో భాగంగా తొలగించినా లేదా రద్దు చేసినట్టు ప్రకటించిన జాబితాలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా తెలపాలన్నారు. అర్హత కలిగి ఉంటే వారి పేర్లను పునరుద్ధరిస్తామని గుర్తు చేశారు. వివాహాలు, వలసలతో ఇతర ప్రాంతాలకు వెళ్లిన శ్రామికుల పేర్లను తొలగిస్తున్నట్లు తెలిపారు. కొత్త జాబ్ కార్డుల కోసం దరఖాస్తులు ఇవ్వాలని కోరారు. ఉపాధి శ్రామికులు పని కల్పించాలని కోరుతూ ఇచ్చిన వినతులు స్వీకరిస్తామన్నారు. ఉపాధి హామీ పథకంలో శ్రామికులు తమ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొస్తే వాటిని పరిశీలించి



పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. గ్రామంలో మురుగునీటి కాలువల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఉపాధి హామీ పథకం కింద మంజూరయ్యే ఇంకుడు గుంతలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఐజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలన అధికారి శంకర్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ రవికుమార్, పంచాయతీ కార్యదర్శులు రమణ కుమార్, ఆశిర్ బాబు గ్రామస్తులు పాల్గొన్నారు. **బూదగవిలో గ్రామసభ :** మండలంలోని బూదగవిలో ఏపీవో సుజాత ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కేవైసీలో శ్రామికుల తొలగింపుకు సంబంధించి అభ్యంతరాలు ఉంటే తెలపాలన్నారు. కొత్త జాబ్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీ రాములు, మాజీ సర్పంచ్ చత్ర గుడి చిరంజీవి, ఫీల్డ్ అసిస్టెంట్ రామాంజనేయులు, ఉపాధి శ్రామికులు పాల్గొన్నారు.

### ఎస్జిఎఫ్ రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు వెంకటాద్రిపల్లి విద్యార్థులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వెంకటాద్రిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు బి భరత్, 66 కిలోల విభాగంలో మరియు సి మైలార్ 55 కిలోల విభాగంలో అనంతపురం ఆర్ డి టి స్టేడియంలో శుక్రవారం జరిగిన జిల్లా స్థాయిలో పోటీలలో మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు అని పిడి రాఘవేంద్ర తెలిపారు. వీరిని ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి శిరీష, ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు అభినందించారు. ఇద్దరు విద్యార్థులు ఈ నెల 28, 29న సత్య సాయి జిల్లా చిగిచెర్ల గ్రామంలో జరిగే రాష్ట్ర స్థాయి జూడో పోటీలలో పాల్గొంటారు. వీరు రాష్ట్రస్థాయి పోటీల్లో గెలపొంది పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు అధ్యాపకులు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# కాలువపల్లిలో ఘనంగా శ్రీ భక్త కనకదాస జయంతి వేడుకలు

## కురుబల ఆరాధ్య వాయిద్యమైనా డోలుతో, గొరవయ్యల నృత్యంతో పురువీధులలో శ్రీ కనకదాసు ఉత్సవ విగ్రహం ఊరేగింపు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కాలువపల్లి గ్రామంలోకురుబ సంఘం ఆధ్వర్యంలో కురుబల ఆరాధ్య దైవమైన శ్రీ భక్త కనకదాస జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది స్థానిక కనకదాస దేవాలయంలోని, కనకదాస విగ్రహానికి ఉదయం నుండి కురుబ సోదరులు సోదరీమణులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమం నిర్వహించి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. సాయంత్రం వాహనానికి పూలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో శ్రీ కనకదాస ఉత్సవ విగ్రహాన్ని ఉంచి వాహనం ముందు మహిళలు చిన్నారులు, హారతులతో ఊరేగింపులో పాల్గొన్నారు. గొరవయ్యాల నృత్యాలతో డప్పు కొట్టే కళాకారులతో విన్యాసాలతో ఎంతోఆకట్టుకున్నాయి. కనకదాస ఉత్సవ విగ్రహాన్ని పురు వీధుల గుండా గ్రామమంతా ఊరేగించారు. "కురుబరు నావుకురుబరు" అనే సాంగ్స్ కు యువకులు స్టెప్పులెయ్యడం జరిగింది. అనంతరం వచ్చిన వారికి భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుబ సోదరులు సోదరిమణులు పాల్గొన్నారు.

### నక్కలపల్లి గ్రామంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు నక్కలపల్లి గ్రామంలో సర్పంచ్ రామిరెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమం వైసిపి కార్యకర్తలు ఆధ్వర్యంలో ఇంటింటికి పోయి సంతకాలు కార్యక్రమం నిర్వహించారు.

# 29న అనంతపురం రూరల్ మండల సర్వసభ్య సమావేశం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండల సర్వ సభ్య సమావేశం ఈనెల 29న మండల పరిషత్ సమావేశ భవనంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పి. దివాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ఎంపిటిసిలు, జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచులు, మండల స్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని ఆయన తెలిపారు. సమావేశానికి హాజరయ్యే మండల స్థాయి అన్ని శాఖల అధికారులు .. మూడు రోజులు ముందుగానే ప్రగతి నివేదికల 15 కాపీలను మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని ఆయన తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో ప్రధాన ఆజెండాలు ప్రాథమిక ఆరోగ్యము, వ్యవసాయం, పల్లె తోటల పెంపకం, విద్య మధ్యాహ్న భోజన పథకం, వెలుగు మండల సమైక్య, శిశు సంక్షేమ, పశువైద్యము, ఉపాధి హామీ పథకం, విద్యుత్, గృహ నిర్మాణం, తాగునీరు పరిశుభ్రత, నీటిపారుదల, హెచ్ ఎల్ సి, రెవిన్యూ శాఖ, పౌరసరఫరాలు, సాంఘిక సంక్షేమ శాఖ, పి ఆర్ పనుల పై ఆయా శాఖల అధికారుల ప్రగతి నివేదిస్తారని తెలిపారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధుల స్వయంగా హాజరుకావాలని ఎంపీడీవో తెలియజేశారు.

### నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు



రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్: మండల పరిధిలో మల్లాపురం గ్రామ సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామికి కార్తీక మాసం శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు సుబ్రహ్మణ్యం స్వామి వారి ఆధ్వర్యంలో గంగాభిషేకం పంచామృతాభిషేకం పుష్పాభిషేకం నిర్వహించి మహా మంగళారతులు నిర్వహించారు అనంతరం ముత్తతలకుమహా మంగళారతులు నిర్వహించారు అనంతరం భక్తదులకు తీర్థ ప్రసాద తీర్థ ప్రసాదలు వినియోగించారు ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు రాయదుర్గం పట్టణం నుండి మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి కర్ణాటక ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున దర్శించుకున్నారు

### అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదానం ప్రారంభం



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని నంది సర్కిల్ సమీపంలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాలాజీ గురుస్వామి, భక్త బృందం ఆధ్వర్యంలో శనివారం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు జరిపి అన్నదానం నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయంలో గత తొమ్మిది సంవత్సరాలుగా అయ్యప్ప మాలదారులకు అన్నదానాన్ని నిర్వహిస్తున్నారు. అన్నదాన కార్యక్రమం దాతల సహకారంతో ఈ నెల 22 నుంచి డిసెంబర్ 31 వరకు జరగనుంది. పట్టణంలోని అయ్యప్ప మాలదారులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులుకావాలని తెలియజేశారు. అనంతరం అన్నదాన దాత ఎన్.సత్యనారాయణ ను సన్మానించారు.

## గ్రామాన్ని సుందరంగా

# తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

### ప్రభుత్వ విప్ , రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సహకారంతో మరింత అభివృద్ధికి అడుగులు వేస్తాం

### తెదేపా సీనియర్ నాయకుడు కల్యం తిప్పేస్వామి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే గ్రామాల అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. ఇందుకు నిదర్శనం గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించడమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోంది.. మండలంలో ని కల్యం గ్రామంలో కూటమి సర్కార్ వచ్చినప్పుడు నుంచి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సహకారంతో సీసీ రోడ్లతో, సుంద రంగా టీడీపీ సీనియర్ నాయకుడు కల్యం తిప్పేస్వామి అభివృద్ధి దిశగా అడుగులు వేశారు.. గ్రామపంచాయతీలో హులికల్ పంచాయతీలో గత ప్రభుత్వంలో అధ్వానంగా రోడ్డు దుస్థితి నెలకొన్న పరిస్థితి ఉండేది.. ఎక్కడికక్కడే మురుగు నిలిచి దుర్గంధం వెదజల్లుతున్న తరుణంలో గ్రామంలో అభివృద్ధి దిశగా తిప్పే స్వామి తన మార్క్ ఏంటో చూపించుకున్నారు.. దాదాపు 20 లక్షల మేర సిసి రోడ్లు, గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దారు.. ఇటీవలే సచివాలయానికి దారి లేకపోగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం నూతన సీసీ రోడ్లను ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు సహకారంతో అభివృద్ధి చేశారు.. ఇంకా రాబోయే రోజులలో గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తిప్పేస్వామి అన్నారు.

# క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం సందర్శన

## అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వేణుగోపాల్



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల పరిధిలోని ఉన్నత పాఠశాల యందు జరిగిన క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాన్ని అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వేణుగోపాల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు ఈ సమావేశాలు ఉపాధ్యాయులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయని విద్యార్థుల్లో సంపూర్ణ పరిజ్ఞానాన్ని పెంపొందించేలా మరియు ఇక్కడ జరిగిన విషయాలు అంశాలు తరగతి గదిలో కచ్చితంగా అమలుపరచాలని తెలియజేశారు ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రాబోవు డిసెంబర్ నుంచి నేను నూరు రోజుల పాఠ్యాంశ ప్రణాళిక రాష్ట్ర అధికారుల నుంచి సమాచారం వస్తుందని దానికి ఉపాధ్యాయులు అందరూ సిద్ధంగా ఉండాలని తెలిపారు అన్నారు ఫండమెంటల్ లిటరసీ మరియు న్యూమరాసి అనే వినూత్నమైన కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాలలో ప్రవేశపెట్టడం జరిగిందని ఈ కార్యక్రమం నిపుణభారత్ అనే కేంద్ర ప్రభుత్వం యొక్క కార్య క్రమం మంగా చెప్పుకోవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు పునాది అభ్యసనా ఫలితాలను సాధించే దిశగా ఈ కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల గైర్హాజరు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రాథమిక ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయుల మీద ఉందని తెలిపారు. కార్యక్రమంలో ప్రదానో పాధ్యులు శ్రీదేవి ఆంజనేయులు, శంకర్ గాయత్రి, ధనుంజయ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### రూ.1లక్ష 20వేల విలువైన ఎరువుల అమ్మకాలు నిలుపుదల



ఉరవకొండ, మేజర్ న్యూస్ : వ్యవసాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు అంతర్గత తనకి బృందం ఏడిఏ యల్లప్ప ఏవో రామకృష్ణుడితో కలిసి రెండో రోజు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. శనివారం స్థానిక శ్రీ సాయి రామప్ప ఆగ్రో ఏజెన్సీస్, సంకల్ప ఎరువుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. శ్రీ సాయి రామప్ప ఆగ్రో ఏజెన్సీస్ దుకాణంలో రూ. 1,20,000 విలువైన ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిల్వలు ఉన్నందున ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేస్తున్నట్లు ఏ డి ఏ యల్లప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో విడపనకల్ ఏవో హెచ్ పెన్నయ్య, ఏఈఓ వెంకటనారాయణ పాల్గొన్నారు.





- ముఖ్య అతిథులుగా ఉపరాష్ట్రపతి ముఖ్యమంత్రి హాజరు
- వేడుకలు నభూతో నభవిష్యత్తు లా వెలిగిపోతున్న ఆధ్యాత్మిక వైభవం
- లక్షలాదిమంది భక్తులు హాజరవుతున్న వైనం
- దేశ విదేశీ భక్తులు రాకతో కిటకిటలాడుతున్న ప్రధాన వీధులు
- విద్యుత్ కాంతులతో దేదీప్యమానంగా ఆధ్యాత్మిక కేంద్రం
- సేవకు మేమున్నామంటున్న సేవాదళం
- భక్తులకు లోటు లేకుండా సౌకర్యాలు ఏర్పాటు

# నేడే సత్యసాయి జయంతి సంబరాలు

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి/ పుట్టపర్తి మేజర్ న్యూస్:** భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు అంగ రంగ వైభవంగా నిర్వహించడానికి సత్య సాయి ట్రస్ట్ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ శత జయంతి వేడుకలు లక్షలాది మంది భక్తుల నడుమ నభూతో నభవిషత్తుల కలకాలం నిలిచిపోయేలా సత్య సాయి ట్రస్ట్ ముందుండి నడిపిస్తోంది. గత పది రోజుల నుంచి పుట్టపర్తి దేశ విదేశీ భక్తులతో నిండిపోయింది. ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తిలో ఎక్కడ చూసినా సాయి నామ స్మరణలతో భక్తుల సందడి పెరిగి వీధి వీధి కిటకిటలాడుతోంది. అడుగు వేస్తే అడుగు వేయలేనంతగా భక్తులు తరలివచ్చి సాయి నామస్మరణ చేస్తున్నారు. ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు గవర్నర్లు కేంద్ర రాష్ట్ర మంత్రులు పుట్టపర్తికి విచ్చేసి సత్య సాయి సమాధిని దర్శించుకోవడం జరిగింది. హిల్ వ్యూ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొని సత్య సాయి వంద రూపాయల నాణ్యాన్ని 100 గోవులను పేద రైతులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ప్రపంచవ్యాప్తంగా 120 దేశాల నుంచి భక్తులు తరలి వచ్చారు.

సత్యసాయిబాబా శత జయంతోత్సవాలు ఆదివారం ఉదయం లక్షలాదిమంది భక్తుల సమక్షంలో నిర్వహించడానికి సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సర్వం సిద్ధం చేసింది. ప్రశాంతి నిలయాన్ని కనివిని ఎరుగని రీతిలో అలంకరింపజేశారు. ఎక్కడ చూసినా విద్యుత్ అలంకరణలో ప్రశాంత్ నిలయంతో పాటు చుట్టుపక్కల ఐదు కిలోమీటర్ల మేర విద్యుత్ కాంతులతో విరాజిల్లుతోంది. చిత్రావతిలో ఏర్పాటుచేసిన లేజర్ షో భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. విద్యాలయాలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి రహదారులు, ప్రశాంతి నిలయం, వెస్ట్ గేట్, తదితర ప్రాంతాలలో భవనాలతో పాటు, వివిధ పూల మొక్కలు చెట్లకు సైతం విద్యుత్ అలంకరణ చేయడంతో పాటు విద్యుత్ కాంతులు మిరుమిట్లు గొలిపేలా రంగు రంగులు వెదజల్లే ఎలా చేయడంతో భక్తులను అట్టే కట్టిపడేస్తోంది.

## దేదీప్యమానంగా ఆధ్యాత్మిక కేంద్రం...

ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తి దేదీప్యమానంగా సర్వాంగ సుందరంగా తయారు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారిక కార్యక్రమంగా నిర్ణయించడంతోపాటు ఈ జయంతోత్సవాలకు రూ. 10 కోట్లు నిధులు కూడా కేటాయించడంతో పాటు సత్యసాయి ట్రస్ట్ కూడా భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. చిత్రావతి నది వద్ద లేజర్ షో ఏర్పాటు చేయడంతో సాయంత్రం 6 గంటలు అయితే చాలు భక్తులు వేలాదిమంది అక్కడికి వెళ్లి లేజర్ షోను వీక్షిస్తుండగా వారు కూడా అక్కడే ఏర్పాటు చేసిన పార్కులో ఉల్లాసంగా గడుపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల నుంచి 2500 సేవా సంస్థలు తరలివచ్చి భక్తులకు సేవలు అందిస్తున్నారు. ఇంత పెద్ద స్థాయిలో సేవా సంస్థలు ఉండడం సత్య సాయి బాబా సేవా నిరతికి నిదర్శనంగా నిలుస్తుంది.



## భక్తులతో కిటకిటలాడుతున్న ఆధ్యాత్మిక కేంద్రం..


ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తిలో భక్తులకు కిటకిటలాడుతోంది. సత్యసాయి శత జయంతోత్సవాలు సత్యసాయి ట్రస్ట్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని వేడుకలు నిర్వహిస్తుండడంతో ఈ ఉత్సవాలకు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. వేడుకలకు మూడు నెలల ముందు నుంచే ఏర్పాటు చేస్తుండడం అందుకు తగ్గట్టు భక్తులకు అనువైన విధంగా ఏర్పాటు చేశారు. దీంతో దేశ విదేశాలకు చెందిన భక్తులు దాదాపు 120 దేశాల నుంచి పుట్టపర్తికి చేరుకున్నారు. దీంతో దేశ విదేశీ భక్తుల కలయికతో పుట్టపర్తి నూతన శోభను సంతరించుకుంది. ప్రశాంతి నిలయం భక్తులతో నిండిపోగా తిరువీధులు సైతం భక్తులతో కళకళలాడుతోంది. శత జయంతి ఆదివారం నిర్వహిస్తుండడంతో దాదాపు 5 లక్షల మంది పైగా వచ్చే అవకాశం ఉందని ట్రస్టు సభ్యుల ద్వారా తెలుస్తోంది. వచ్చే భక్తులందరికీ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## ముఖ్య అతిథులుగా ఉప రాష్ట్రపతి, ముఖ్యమంత్రి

సత్యసాయి శత జయంతి వేడుకలు ఆదివారం నిర్వహిస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్, హాజరవుతున్నారు. వీరు శనివారమే పుట్టపర్తికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 19 తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో కలిసి వేడుకలలో పాల్గొనగా శనివారం రాష్ట్రపతి వస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నారా లోకేష్ రెండో మారు పుట్టపర్తికి విచ్చేశారు. రాష్ట్రపతితో కలిసి వివిధ కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. శనివారమే ఉప రాష్ట్రపతి రాధాకృష్ణ పుట్టపర్తి చేరుకున్నారు. శనివారం సాయంత్రం హిల్ వ్యూ స్టేడియంలో జరిగే 44వ డీమ్డ్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి ముఖ్య అతిథిగా పాల్గొంటారు వీరంతా శనివారం రాత్రి ప్రశాంతి నిలయంలో బసచేస్తారు.

## పుట్టపర్తిలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

### స్వాగతం పలికిన ముఖ్యమంత్రి



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణ శనివారం మధ్యాహ్నం 3:07 గంటలకు ప్రత్యేక విమానంలో పుట్టపర్తికి విచ్చేశారు. విమానాశ్రయంలో ఉప రాష్ట్రపతి సిపి.రాధాకృష్ణన్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు అధికారులు, కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి ప్రశాంతి నిలయానికి చేరుకున్నారు. ఇక్కడ సత్యసాయి సెంట్రల్ మేనేజింగ్ ట్రస్ట్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, నిమిష్ పాండే ఆయనకు సాగర స్వాగతం పలికారు. అక్కడ నుంచి సాయి కుల్వంత్ హాలు కు సత్యసాయి సమాధిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి స్వాగతం పలికిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతోత్సవా లలో పాల్గొనేందుకు శనివారం ఉదయం పుట్టపర్తి విమానాశ్రయానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము కు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం,చేనేత, జౌలి శాఖ మంత్రి ఎస్. సవిత, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, హిందూపురం ఎంపీ బికె. పార్థసారథి, అనంతపురం ఎంపీ



అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, మడకశిర ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, 13వ జాతీయ నెహ్రూ యువ కేంద్రం వైస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, సీసీఎల్ఏ, స్పెషల్ సీఎస్ జయలక్ష్మి, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, డిఐజి షిమోషి, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రపతి ప్రత్యేక కాన్వాయ్ ద్వారా పుట్టపర్తి లోకి చేరుకోవడం జరిగింది.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న

## ట్రాక్టర్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణం మల్లాపురం లేఔట్ సమీపంలో అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు అధిక వేగంతో వచ్చి రాయదుర్గం పట్టణం నుండి తన సొంత పనులు ముగించుకొని ద్విచక్ర వాహనంలో మల్లాపురం గ్రామానికి సంబంధించిన కాపు విశ్వనాథ్ ను ఢీకొన్న ట్రాక్టర్ ఢీకొనడంతో వాహనదారుని తలకు తీవ్రగాయం కావడంతో స్థానికులు గుర్తించి అంబులెన్స్ కు ఫోన్ ద్వారా తెలపడంతో హుటా హుటిన రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన స్థానికులు వైద్యులు పరీక్షించి మెరుగైన చికిత్స కోసం బళ్లారి విమ్స్ కు తరలించారు స్థానికులు తెలిపిన వివరాల మేరకు గత రెండు మూడు రోజుల నుండి పట్టణానికి సంబంధించిన కనేకల్ రోడ్డు సమీపంలో కొత్తగా వేస్తున్న వెంచర్కు అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని గత కొన్ని రోజులుగా మల్లాపురం లేఅవుట్ సమీపం లోని కొండల్లో ఎర్రమట్టిని గుట్టు చప్పుడు కాకుండా రాత్రి వేళల్లో అక్రమ లేఔట్లకు తరలిస్తున్నారని స్థానికులు తెలిపారు. వాహనాలు అధికలోడుతో వెళ్తున్నా తనిఖీలు లేవు. అప్పుడప్పుడు కేసులు నమోదు చేసి వదిలేస్తున్నారు. రాజకీయ పలుకుబడే కారణం.



మితిమీరిన వేగంతో ట్రాక్టర్లు వెళ్లడంతో తరచూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు వీటిని అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు. అధికారుల పట్టింపేది.. వాహనాలు అధికలోడుతో వెళ్తున్నా తనిఖీలు లేవు. పరిమితికి మించి లోడు ఉండటంతో బ్రేకులు వేసినా కంట్రోల్ కాలేవు. ఫలితంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సంబంధిత అధికారులు పట్టించుకోని ఎర్రమట్టి దందా చేస్తున్న వారిపై ఉక్కు పాదం మోపి ప్రమాదాలు జరగకుండా ఎర్ర బంగారం దోచుకుంటూ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# శానిటేషన్ పనులు పరిశీలన



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం ఉంతకల్లు గ్రామంలో పారిశుద్ధ పనులను బొమ్మన హాల్ ఎంపీడీవో విజయ భాస్కర్ శనివారం పరిశీలించారు. గ్రామాలలో అపరిశుభ్రత ఉన్న ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పారిశుధ్య కార్మికులకు తెలియజేశారు. ఇంటి పరిసరాలను ప్రతి ఒక్కరూ సుబ్రముగా ఉంచుకోవాలన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని దర్గా హొన్నూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఎంపీడీవో హాజరయ్యారు. ఉపాధి హామీ పథకం కింద మంజూరైన జాబ్ కార్డులు ఏ కారణాలతో తొలగించారు వాటిపైన తనిఖీ చేశారు. కొత్త జాబ్ కార్డు కావాల్సిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జాబ్ కార్డ్ విషయంలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ నాగభూషణ, పంచాయతీ కార్యదర్శులు అనిల్ వీఆర్వో రామన్న, టిడిపి నాయకులు పాల్గొన్నారు.









# ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాలతో

## 13వ వార్డులో ఐదు లక్షలతో డ్రైనేజీలు ఏర్పాటు

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు ఎస్ సడ్లపల్లిలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ మరియు టిడిపి సీనియర్ నాయకులు ఎ నాగరాజు చొరవతో ఐదు లక్షలతో నిధులతో డ్రైనేజీలు వార్డులో ఏర్పాటు చేయడం జరిగిందని వార్డు కౌన్సిలర్ ఆర్ సునీత వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# వైభవంగా లక్ష్మి నరసింహస్వామి ప్రాకారోత్సవం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ దేవాలయం పెన్నోబిలం లక్ష్మీ నరసింహ స్వామి వారి ప్రాకారోత్సవం మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ వైభవంగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి సీఎన్ తిరుమలరెడ్డి ఆదేశాల మేరకు, దేవాలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే లక్ష్మీ సమేత నరసింహస్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామి వారికి పంచామృతాభిషేకం, సుగంధ పుష్పాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిపై కొలువు దీర్చారు. ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి తదుపరి స్వామివారిని భాజా భజంత్రీల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. తదనంతరం లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి, ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపంలో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దండా వెంకటేశులు, ప్రకాష్, నరసింహులు, భక్తులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విశ్వ విద్యాలయంలో గ్రాండ్ పేరెంట్స్ డే



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలంలోని పాలసముద్రం వద్ద గల నాసిన్ అకాడమీలో ఏర్పాటు చేసిన కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ప్రిన్సిపాల్ కృష్ణ రావు ఆధ్వర్యంలో గ్రాండ్ పేరెంట్స్ డే కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాసిన్ సి పి డబ్ల్యూ డి ఏఫ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు అనంతరం కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేసి తక్కువ కాలంలోనే మంచి స్పందన రావడం విద్యార్థులలో నైపుణ్యత పెరగడం, జరగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు కాకుండా గ్రాండ్ పేరెంట్స్ డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయదలచి, వారికి కూడా వయసులో పెద్దవారిని ఎంపిక చేసి వారికి పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి సన్మాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి సౌకర్యాలను అందించడం జరుగుతుందని తెలిపారు.

## కనకదాసు విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సవిత



రొద్దం, మేజర్ న్యూస్ : మండలంలోని కలిపి గ్రామంలో కురుబ కులస్తుల కోరిక మేరకు కురుబల ఆరాధ దైవమైన భక్త కనకదాసు విగ్రహాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆవిష్కరించారు. తన తండ్రి కీర్తిశేషులు మాజీ మంత్రి మాజీ పార్లమెంట్ సభ్యులు ఎస్ రామచంద్ర రెడ్డి జ్ఞాపకార్థంగా అందజేశారు. భక్త కనకదాసు జయంతి సందర్భంగా కురుబ కులస్తులు, కూటమి నాయకులతో కలిసి విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు.

## బొలెరో- బస్సు ఢీ

**పలువురికి గాయాలు**






తాడిమర్రి మేజర్ న్యూస్ : మండలంలోని చిల్లకొండయ్య పల్లి గ్రామ సమీప ప్రధాన రహదారిపై శనివారం నాడు జరిగిన రోడ్డు ప్రమాదంలో బొలెరో వాహనం బస్సు ఢీకొని 9 మందికి పైగా గాయపడినట్లు సమాచారం. గాయపడిన వారిలో ఒక చిన్నారి కూడా ఉన్నట్లు తెలిసింది. పార్నపల్లికి చెందిన బొలెరో వాహనం బెంగళూరుకు అరటిపండ్లు తీసుకుని వేగంగా ప్రయాణిస్తున్న సమయంలో, రహదారి ఎడమ వైపున గుంతలు ఉండడంతో డ్రైవర్ కుడివైపుకు వాహనాన్ని తిప్పాడు. అదే సమయంలో ఎదురుగా అనంత పూర్-పులివెందుల-కడప ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సు రావడంతో ఢీకొనడం జరిగింది.అయితే, ప్రమాదం మరింత తీవ్రమవకుండా ఆర్టీసీ బస్సు డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని ప్రయాణికులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారిని 108 వాహన సిబ్బంది ప్రథమ చికిత్స చేశారు.

## దాతల దాతృత్వం

**వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం**



గోరంట్ల, మేజర్ న్యూస్ : నేత కార్మికుని భార్య అనారోగ్యం బారిన పడి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో ఆపరేషన్ చేయించాలని వైద్యులు సూచించడంతో చేతిలో చెల్లి గవ్వలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేత కార్మికునికి నేనున్నానంటూ దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణానికి చెందిన 4వ వార్డులో నివాసం ఉంటున్న నేత కార్మికుడు మహబూబ్ బాషా భార్య ముఖీమా అనారోగ్య కారణాల వలన బాధపడుతుండగా అత్యవసర చికిత్స కొరకు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు నిమ్మల శ్రీధర్ ను ఆశ్రయించారు. తక్షణమే స్పందించి అందుబాటులో ఉన్న పార్టీ నాయకులతో చర్చించి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. నిమ్మల శ్రీధర్, మరియు యర్రయ్యగారి పల్లి నీలకంఠ రెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ నబీ రసూల్, మైనారిటీ నాయకులు కలీం ఖాన్ తో పాటు ఇతర ముస్లిం సోదరులు కలిసి రూ.52,000లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు నిమ్మల శ్రీధర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యర్రయ్యగారి పల్లి నీలకంఠ రెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ నబీ రసూల్, యూనిట్ ఇంచార్జ్ కలీం ఖాన్, మామిడికాయల హరిప్రసాద్, కురుమాల నరేంద్ర మరియు ముస్లిం మైనారిటీలు పాల్గొన్నారు.

## శ్రీ కాశిరెడ్డి నాయన క్షేత్రంలో నిత్య అన్నదానం పునఃప్రారంభం



తాడిమరి మేజర్ న్యూస్ :: మండల కేంద్రంలోని తూర్పు చెరువు సమీపంలో ఉన్న శ్రీ కాశిరెడ్డి నాయన క్షేత్రంలో గత కొద్ది రోజులుగా నిలిచిపోయిన నిత్య అన్నదాన కార్యక్రమం మళ్లీ ప్రారంభమైంది. కొన్ని కారణాల వల్ల నిలిపివేయబడిన ఈ సేవా కార్యక్రమాన్ని, పావగడ గ్రామానికి చెందిన నాగరాజు శనివారం నుండి తిరిగి ప్రారంభించినట్లు తెలిపాడు.నాగరాజు మాట్లాడుతూభక్తుల సేవార్థం నిత్య అన్నదానం నిరంతరంగా కొనసాగించేందుకు తాము ముందుకు వచ్చామని, భక్తులందరూ స్వామివారి ప్రసాదంగా అందిస్తున్న అన్నాన్ని స్వీకరించి వెళ్లవచ్చని విజ్ఞప్తి చేశారు. మండల ప్రజలు, భక్తులు ఈ కార్యక్రమ పునఃప్రారంభాన్ని హర్షం వ్యక్తం చేస్తున్నారు

## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే పరిటాల సునీత



**రామగిరి మేజర్ న్యూస్:** సత్యసాయి బాబా వారి శత జయంతి వేడుకలకు హాజరయ్యేందుకు గాను పుట్టపర్తికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడును శనివారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పుట్టపర్తి విమానాశ్రయంలో కూటమి నాయకులతో కలసి ఆహ్వానించారు.

## ఘనంగా జంతు ప్రపంచం ప్రదర్శన




ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ నాగులూరు వద్ద ఉన్న రూపా రాజా పి సి ఎం ఆర్ పాఠశాలలో ఘనంగా జంతు ప్రపంచాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల జంతువుల వేషధారణలతో జంతువుల గురించి వన్యప్రాణుల గురించి వాటి జీవన శైలి గురించి విద్యార్థులు అద్భుతంగా వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ మాట్లాడుతూ భూమిపై ఉన్న వివిధ రకాల జీవరాశులన్నీ జంతు ప్రపంచంలో భాగమే ఈ వైవిధ్యం పర్యావరణ స్థిరత్వానికి మరియు జీవ సంబంధిత సమతుల్యతకు అవసరం అన్నారు. జంతువుల పట్ల మనిషి హింసాత్మకంగా ప్రవర్తించరాదన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రూప రాజా కృష్ణ, జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ నరేష్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ ఇంటికి ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ ఇటీవల బెంగుళూరు లో మోకాలి కి శస్త్ర చికిత్స ఆపరేషన్ చేయించుకొన్న ఇంటి దగ్గర ఉన్న మాజీ ఎంపీపీ మద్దిలేటి నీ అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ధర్మవరం పట్టణంలో వారి స్వగృహానికి వెళ్లి పరామర్శిం చారు.మద్దిలేటి ఆరోగ్య పరిస్థితిని తేలుకొని. త్వరితగతిన పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పట్టణ వాల్మీకి నేతలు బొట్టు కిష్ట, రాజన్న పూజ మొబైల్స్ సాయి అంకె దుర్గేష్ తదితరలు పాల్గొన్నారు..

## స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వం లక్ష్యం



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ మండల పరిధిలోని రేగాటిపల్లి చెరువు. హంద్రీ నివానీటి ప్రవాహంతో పూర్తిస్థాయిలో నిండిన సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిల కంమధుసూదన్ రెడ్డి, సతీమణి చిలకం ఛాయాదేవి తో కలిసి చెరువుకు గంగపూజ నిర్వహించారు. అనంతరం చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రేగాటిపల్లి చెరువు పూర్తి దశలో నిండడం గ్రామ ప్రజలకు ఎంతో సంతోషదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడమే జనసేన పార్టీ లక్ష్యం అని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు గ్రామములో ఏర్పాటుచేసిన త్రాగునీటి ప్లాంటు పనులు పూర్తి అయిన నేపథ్యంలో సతీమణి చిరకం ఛాయాదేవితో పాటు వారు ప్లాంటును ప్రారంభించారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ధనాపురం విద్యార్థుల ఎంపిక



పరిగి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ధనాపురం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినిలు అవంతి తస్మియా చరణ్ రాష్ట్రస్థాయి వాలీబాల్ అండర్ 14 పోటీలకు ఎంపికయ్యారు,

బుధవారం అనంతపురం జూనియర్ కాలేజీలో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలలో ధనాపురం విద్యార్థినిలు ప్రతిభ కనబరిచి డిసెంబర్ నెలలో నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని జ్యోతిర్మయి మరియు పిడి నాగరాజు ఉపాధ్యాయుల బృందం ఎస్ఎంసి చైర్మన్ తల్లిదండ్రులు గ్రామస్తులు అభినందించారు.

## సత్యసాయి జన్మదిన వేడుకలకు
# తరలి వెళుతున్న సాయి భక్తులు



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలకు దేశ విదేశాల నుండి భారీ సంఖ్యలో సాయి భక్తులు తరలి వెళు తున్నారు. అందులో భాగంగానే పుట్టపర్తి నియోజవర్గ నల్ల మాడ మండలం నుంచి అధిక సంఖ్య లో సాయి భక్తులు తరలి వెళుతున్నారు. కనులారా సత్య సాయి బాబా ప్రత్య క్షమై తమ అవతా రాన్ని ప్రజలకు చూ పెడుతున్న విధంగానే కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు ప్రస్తుతం పుట్టపర్తిలో చేసిన పనులు, ప్రజలకు భక్తులకు సత్యసాయి బాబా చేసిన అనేక సేవా కార్యక్రమాలను కళ్ళకు కట్టినట్లు చూ పెట్టడంతో అత్యధిక సంఖ్యలో సాయి భక్తులు తరలి వెళ్లడం గత వారం రోజులుగా నిత్యం కనబడుతోంది. కేంద్ర ,రాష్ట్ర ప్రభు త్వాలు సత్య సాయి బాబా నూరువా శత జయంతి ఉత్సవాలకు ప్రాధాన్యతకల్పించడం భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా పుట్టపర్తిలో నిర్వహిస్తున్నటువంటి సామాజిక సేవా కార్య క్రమాలకు కొదవలేక పోవడం బాబా స్ఫూర్తితోనే జరుగు తుందన్న నమ్మకం తోనే భక్తులు అత్యధిక సంఖ్యలో తరలి వెళ్తున్నారు. దీంతో నల్లమాడ మండలం నుంచి బాబా జన్మది నోత్సవాలకు ప్రతి గ్రామం నుంచి వందల సంఖ్యలో సాయి భక్తులు తరలివెళ్లి సత్య సాయి భవన్ దర్శించుకోవడం కనబడుతోంది. అంతే కాకుండా దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారత రాష్ట్రపతి మర్మ అనేక శాఖల మంత్రులు ఉప రాష్ట్రపతులు పుట్టపర్తి తరలివచ్చి సత్య సాయి భవన్ దర్శించుకోవడం పుణ్యప్రదంగానే కనబ డుతుందని సాయి భక్తులు పేర్కొంటున్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిమ్మమ్మమర్రిమానులో ఓబులేష్ గుట్టలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం విగ్రహ ప్రతిష్ట పూజలు అంగరంగ వైభవంగా గ్రామస్తులు, తిమ్మ మాంబ ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట పూజలు ఆలయంలో ప్రత్యేక అర్చకులచే గోపూజ, అగ్నిగుండ హోమం, ప్రతిష్ట పూజలు, హోమాలు పూజలు నిర్వహించారు. స్వామివారి విగ్రహాన్ని ప్రత్యేక అలంకరణ చేసి ఆలయంలో ఏర్పాటుతో భక్తులకి, హాజరైన ప్రజలకు దర్శనం అవకాశం కల్పించారు. స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కోసం చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామికి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీస్సులు పొందారు. ప్రతిష్ట పూజలకు హాజరైన వారికి అన్నదాన వసతి కల్పించారు.

## విద్యార్థి మిస్బా కుటుంబానికి ఆర్థిక సాయం



**కదిరిటౌన్, మేజర్ న్యూస్:** వైసీపీ ప్రభుత్వంలో ఆత్మహత్య చేసుకున్న మిస్బా తల్లిదండ్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ చేతుల మీదుగా రూ.5 లక్షల చెక్కు, ఇంటి పట్టా కట్టుకోవడానికి మంజూరు పత్రం, అదే విధంగా న్యాయశాఖ మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్ లక్ష రూపాయలు, ఎమ్మెల్యే షాజహాన్ లక్ష అందజేశారు. శనివారం మదనపల్లె పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలుగుదేశం రాష్ట్ర నాయకులు అందరూ కలిసి 3 లక్షల రూపాయలు మొత్తం పది లక్షల రూపాయలు, ఇంటి స్థలం, ఇల్లు కట్టుకోవడానికి శాంక్షన్ లెటర్ ఇవ్వడం జరిగింది. ఆ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ముస్తఫ్ మౌలానా, హజ్ కమిటీ చైర్మన్ హుస్సేన్, స్వచ్ఛ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, డైరెక్టర్ ముస్లిం డైరెక్టర్ ఫరూక్ షిప్లి, పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాలపాటి దీన్నే ఆంజనేయ స్వామి ఆలయంలో కార్తీక శనివారం సందర్భంగా ఉదయం నుండి ఆల య శుద్ధి, అభిషేకాలు అర్చనలు, ప్రత్యేక పూజలు తో పాటు దూప దీప నైవేద్యా లను సమర్పించారు. విచ్చేసిన భక్తాదులకు దర్శన భాగ్యం కల్పించారు. పలు ప్రాంతాల నుండి భక్తాదులు విచ్చేసి స్వామివారి కృపలో పాత్రులయ్యారు. కార్తీక మాస శనివారం సందర్భంగా ఆల యాలు కిటకిటలా డాయి. శ్రీరామ నామస్మరణతో భక్తాదులు ఆధ్యాత్మికతలో ఆసీనులయ్యారు.

# పదో తరగతి విద్యార్థులపై దృష్టి సారించాలి.. ఏజీసిడి ఓ అనిత



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం విద్య వ్యవస్థలో విద్యార్థు లకు మెరుగైనవిద్యను అందించడానికి విద్యాశాఖ పలు మార్పులు తీసుకు రావడం విద్యలో పోటీ తత్వం పెరిగింది. దీంతో గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రతి కుటుం బంలో విద్యార్థులను విద్యావంతులు చేయ డమే తల్లిదండ్రులు లక్ష్యంతో గ్రామీణ ప్రాంతంలో బడిమా నిన బాలికలకు ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ ,బిసి నిరుపేద బాలికలకు కస్తూరిబా పాఠశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించేలా చర్యలు చేపట్టినట్లు ఏజీ సి డి ఓ అనిత తెలిపారు. నంబుల పూలకుంట కస్తూరిబా పాఠశాలను శనివారం ఉదయం ఎజీసిడిఓ అనిత పరిశీలించారు. ఏ జి సి డి ఓ మాట్లాడుతూ తాను నూతనంగా బాధ్యతలు తీసుకు న్నాననీ తెలిపారు. ప్రతి కస్తూరిబా పాఠశాల చక్కదిద్ద డమే లక్ష్యమన్నారు. పాఠశాలలో బాలికలకు రోజు వారీగాఅమలవుతున్న మేనులో ఎటు వంటి లోటుపాట్లు జరగకుండా చూస్తామ న్నారు. మెనూ. విద్య ,పరిసరాలు, బాలికల శుభ్రతలు, చక్కగా ఉండాలని ప్రిన్సిపల్ రిహానాకు పలు సూచనలు చేశారు. రానున్న పది పరీక్షల్లో 100% ఉత్తీర్ణత లక్ష్యం కావాలన్నారు. బాలికలకలు మంచి ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యానీ యులు పాఠాలు చక్కగా బోధించి ఉత్తీర్ణత శాతం పెంచాలని సూచిం చారు. పాఠశాలలో గదులు, బాలికలకు కల్పిస్తున్న మౌలిక వసతులు, సీసీ కెమెరాలు, విద్య బోధనలపై పూర్తిస్థా యిలో ఆరా తీశారు. ప్రభుత్వం బాలికలకు సరఫరా చేస్తున్న ల్యాప్టాప్ లు, కంప్యూటర్లు, పరుపులు, తదితర వంటివి బాలికలకు అమలయ్యాల చూడాలని ప్రిన్సిపాల్ కు తెలియజేశారు, ఉపాధ్యాయనీల పనితీరు, రోజువారీ గాబాలికల మెనులో ఏమైనా లోటుపాట్లు జరిగినట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తప్పక ఉంటాయని ఏ జి సి డి వో తెలిపారు.

# లేపాక్షి ఆలయంలో నూతన రంగులు దిద్దుతాం

## ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్



**లేపాక్షి మేజర్ న్యూస్:** లేపాక్షి ఆలయంలోని చిత్రకళలను పర్యాటకులను ఆకర్షించే విధంగా నూతన రంగులు దిద్దుతామని లేపాక్షి ఆలయ చైర్మన్ రమానందన్ పేర్కొన్నారు, శనివారం నాడు ఆయన ఆలయ గైడ్ విరూపన్న ఆధ్వర్యంలో ఆలయంలోని చిత్రకళలను పరిశీలించారు ఎన్నో అద్భుతాలకు నిలయంగా ఉన్న చిత్రకళలు లేపాక్షి లో ఉన్నాయని పర్యాటకులను ఆకర్షించే విధంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారాలతో వాటికి పూర్వ వైభవం తెచ్చి పర్యాటకులకు అందుబాటులో తీసుకువస్తామని , దేవాదాయ శాఖ, పురావస్తు శాఖ అధికారులతో కలిసి నివేదిక సిద్ధం చేస్తామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీనివాసులు, లక్ష్మీ నరసింహ శర్మ, దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే కందికుంట

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలలో భాగంగా శనివారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు పుట్టపర్తి విమానా శ్రయానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లకు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ "పువ్వు"అందజేసి నమస్కారం తెలిపి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఇతర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# బాబా బోధనలతో ఆధ్యాత్మిక సేవలు

**- ప్రపంచవ్యాప్తంగా 225 సేవా కార్యక్రమాలు**
**- పదివేల గ్రామాలలో సత్యసాయి పాదుకాయాత్ర**
**- ఆర్జే రత్నాకర్**




**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి/పుట్టపర్తి మేజర్ న్యూస్:** సత్య సాయి ఆధ్యాత్మిక ప్రవచనాలు సేవా కార్యక్రమాలు ఎన్నో చేపట్టడం జరుగుతోందని సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్ పేర్కొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి సాయి సమాధి దర్శనానంతరం ఆయన మాట్లాడారు. సత్య సాయి బాబా 1926 నవంబర్ 23వ తేదీన జన్మించిన అనంతరం 1940 లో 14వ ఏట అవతరణ చేశారన్నారు. అప్పట్లో బ్రిటిష్ పాలన లో సైతం తన ఆధ్యాత్మిక ప్రవచనలు బోధనలతో సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. విశ్వవ్యాప్తంగా 225 వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఒరిస్సా రాష్ట్రంలోని పదివేల గ్రామాలలో సత్యసాయి పాదుకాయాత్ర నిర్వహించారన్నారు. ప్రేమ వాహిని రథం ఒరిస్సాలో భక్తులు నడిపారన్నారు. 25 రాష్ట్రాలలో 400 జిల్లాల్లో 6,500 సంస్థలు సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా 2500 సేవా సంస్థలు ఉన్నాయన్నారు. పాడేరు విశాఖపట్నంలో తాగునీటి సౌకర్యం చత్తీస్గఢ్ పా రిశుధ్య నిర్వహణ కార్యక్రమానికి సాయి భక్తులు శ్రీకారం చుట్టారన్నారు. దేశాలు తెగలు మతాలు వేరైనా సేవాభావం ఒక్కటేనని సత్యసాయి నిరూపించారన్నారు.


## భక్తిశ్రద్ధలతో
# శ్రీ నంది విగ్రహ ప్రతిష్ట



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి సమీపంలోఎం.కొత్తపల్లి బండపై శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి సన్నిధానం ఆవరణం లో శివాలయం ముఖ ద్వారం వద్ద శనివారం శివాలయం నిర్మాణ దాత మహ్మద్ రఫీ సహాయ సహకారాల తో పురోహితులు పంచరత్న సురేష్ శర్మ మంత్రోచ్చారణలతో శ్రీ నంది విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు భక్తిశ్రద్ధ లతో ఘనంగా నిర్వ హించారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనే యులు నాయుడు గురుస్వామితెలిపారు. ముందుగా వినాయక స్వామి,సుబ్రహ్మణ్యం స్వామి,శ్రీఅయ్యప్పస్వామివారి ఆలయా ల్లో పూజలు నిర్వ హించి, అనంతరం శివాలయం ముఖ ద్వారం వద్ద శ్రీ నంది నూతన విగ్రహానికి ప్రత్యేక పూజలతో ఓం నమః శివాయ పంచాక్షరీ నామస్మ రణలతో విగ్రహ ప్రతిష్ట పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించి, పూజా కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప, శివుని మాలధారణ భక్తులకు తీర్థ ప్రసా దాలు,అన్నదానం బిక్ష సౌకర్యాలు కల్పిం చారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్లఆంజనేయులు నాయుడు గురు స్వామి తెలిపారు. 7వరోజు మాలధారులకు అన్నదానం ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి సన్నిధానంలో శనివారం 7వరోజు శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు అరుణజ్యోతి సహాయ సహకారాలతో 344 మంది అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్నదానం బిక్ష ఏర్పాటు చేశారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురు స్వామి తెలిపారు. అలాగే 3రోజుల రాత్రి వేళల్లో బ్యాంక్ శీను కుమారుడు పుట్టినరోజు సందర్భం గా అయ్యప్ప భక్తులకు భిక్ష ఏర్పాటు చేయగా,ప్రకాష్,జశ్వంత్ కలిసి అల్పాహారం బిక్ష సౌకర్యం కల్పించారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ టైలర్ నిజాం వలి,సర్పంచ్ శంకర్ రెడ్డి, యువ సేవకులు మల్లెల రమేష్, మాలధారణ భక్తులు, వడ్డివారిపల్లి, ఎం.కొత్తపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.


శ్రీ సత్యసాయి బాబా
శత
జయంతి
వేడుకలకు
విచ్చేయుచున్న
భక్తులకు
స్వాగతం - సుస్వాగతం
100
జూటూరు రామ్మోహన్ రెడ్డి కాంట్రాక్టర్
గూనిపల్లి, బుక్కపట్నం మం॥, శ్రీ సత్యసాయి జిల్లా.


ప్రపంచ ఆధ్యాత్మిక
కేంద్రంగా విరాజిల్లుతున్న
పుట్టపర్తిలో జరుగుతున్న శ్రీ సత్యసాయి బాబా
శత జయంతి వేడుకలకు విచ్చేయు
అతిరథ మహారథులకు,
శ్రీ సత్యసాయి భక్తులకు
స్వాగతం - సుస్వాగతం
ముడుమాల రమణా రెడ్డి
క్లాస్ వన్ కాంట్రాక్టర్, పుట్టపర్తి


స్వాగతం..
సుస్వాగతం...
ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న
పుట్టపర్తిలో జరుగుతున్న శ్రీ సత్యసాయి బాబా
శత జయంతి వేడుకలకు విచ్చేయు
అతిరథ మహారథులకు, శ్రీ సత్యసాయి భక్తులకు
స్వాగతం - సుస్వాగతం
మల్లికార్జున
బిల్డర్, పుట్టపర్తి


ప్రేమమూర్తికి
100 YEARS
శతజయంతి
శుభాకాంక్షలు
ప్రేమ స్వరూపులు విశ్వ మానవ
శ్రేయోభిలాషులకు, విద్య, వైద్య, త్రాగునీరు
అందించిన కలియుగ ప్రత్యక్ష దైవం
శ్రీశ్రీశ్రీ భగవాన్
సత్యసాయిబాబా వారి
జయంతి శుభాకాంక్షలు...
స్వామి మీ దీవెనలు ఎల్లవేళ మాపై ఉండాలని
కోరుకుంటూ...
మీ..
గంగాధర్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
పుట్టపర్తి, శ్రీసత్యసాయి జిల్లా.
సెల్ : 99638 00782


సర్వ ధర్మ స్వరూప సాయి, సాక్షాత్తు శివ స్వరూపి
శ్రీ సత్యసాయి బాబా శత జయంతి
వేడుకలకు విచ్చేయు భక్తులకు
స్వాగతం - సుస్వాగతం
శ్రీమతి దిల్షాద్ షేక్
మాజీ కౌన్సిలర్, పుట్టపర్తి
మహమ్మద్ రఫీ బిల్డర్,
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి
పుట్టపర్తి మరియు కుటుంబ సభ్యులు


భగవాన్
శ్రీ సత్యసాయి బాబా వారి
శత జయంతి వేడుకలకు
విచ్చేయు భక్తులకు స్వాగత సుమాంజలిలు
ఆ సాయి ఆశీస్సులు ఎల్లవేలలా మన అందరిపై
ఉండాలని కోరుకుంటూ..
TRUTH RIGHT CONDUCT PEACE LOVE NON VIOLENCE
యర్రా మంగ్లీ బాయ్ సర్పంచ్, పెడబల్లి పంచాయితీ
రాజశేఖర్ నాయక్, పంచాయితీ కార్యదర్శి పెడబల్లి పంచాయితీ, పాలకవర్గం, పుట్టపర్తి.


కలియుగ అవతార మూర్తి, సత్యం, ధర్మం, ప్రేమ,
శాంతిని పంచిన భగవాన్
శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి
వేడుకలకు విచ్చే భక్తులకు స్వాగతం - సుస్వాగతం
రమాదేవి
మాజీ ఎం.పి.పి. పుట్టపర్తి
శ్రీరామ్ రెడ్డి
సహకార సంఘం అధ్యక్షుడు
వెంగలమ్మ చెరువు, పుట్టపర్తి మం॥
శ్రీ సత్యసాయి జిల్లా.
దినేష్ కుమార్ రెడ్డి
ప్రణీత్ కుమార్ రెడ్డి

# ఏఐఎఫ్ డిఎస్ రాష్ట్ర ప్రథమ మహాసభ జయప్రదం చేయండి

**ఏఐఎఫ్ డిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నందు, సిద్దు**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : కర్నూలు జిల్లా కేంద్రంగా డిసెంబర్ 5, 6వ తేదీలలో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని ఏఐఎఫ్డిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నందు, సిద్దు పిలుపునిచ్చారు. అసెంబ్లీ టైగర్ ఓంకార్ నగర్ కర్నూల్ లో జరిగే మహాసభల కరపత్రాలను స్థానిక జూనియర్ కళాశాల ఆవరణంలో శుక్రవారం సమాఖ్య విద్యార్థి ప్రతినిధులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన భాజపా ప్రభుత్వం జాతీయ విద్యా విధానం 2020 రాష్ట్రాల ఫెడరల్ హక్కులను కాలరాస్తుందని, రిజర్వేషన్లకు పాతర వేస్తుందని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను సంక్షోభంలోకి నెట్టి, అశాస్త్రీయమైన పాఠ్యాంశాలను, ఇతిహాసాలను విద్యార్థుల మెదళ్ళ లోకి ఎక్కించబోతున్నట్లు తెలిపారు. 472 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉంటే అందులో 210 కాలేజీలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్ లేకపోవడం దారుణమన్నారు. మహాసభల్లో విద్యారంగానికి పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించాలని కోరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.6400కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్లో పెండింగ్లో ఉన్నట్లు తెలిపారు. పీజీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ కు అడ్డంకి గా ఉన్న జీవో 77 రద్దు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. వసతి గృహం విద్యార్థులకు ప్రస్తుత ధరలకు అనుగుణంగా మెస్, కాస్మెటిక్ చార్జీలు పెంచకుండా విద్యార్థులతో చెలగాటమాడుతున్నట్లు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య జిల్లా నాయకులు తరుణ్, మండల అధ్యక్ష కార్యదర్శులు మధు, కుల్లాయి స్వామి, సాయి, అమరేష్, సుధీర్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లను రక్షిద్దాం..
# ఆడపిల్లలను చదివిద్దాం

**- సిడిపిఓ నాగమణి**



బొమ్మనహల్, మేజర్ న్యూస్ : ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం అంటూ ప్రతి కుటుంబంలోనూ మార్పు రావాలని సిడిపిఓ నాగమణి విద్యార్థి తల్లిదండ్రులకు సూచించారు. బేటీ బచావో బేటీ పడావో స్కీం ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం లో భాగంగా యాక్షన్ ప్లాన్ 2025-26 ప్రకారం, నవంబర్ నెల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా బాల్య వివాహాలు మరియు బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం శనివారం బొమ్మనహాళ్ గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సిడిపిఓ నాగమణి అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగమణి మాట్లాడుతూ బాలిక చదువుకుంటే కుటుంబం సమాజం అభివృద్ధి చెందుతుంది అన్నారు. బాలికలకు సమాన హక్కులు, రక్షణ ,విద్య మరియు అవకాశాలు తప్పనిసరిగా అందాలనీ బాల్య వివాహాల నివారణ, బాలికలపై హింస, ట్రాఫికింగ్, లైంగిక వేధింపుల వంటి సమస్యలపై బాలికలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. బాల్య వివాహం జరిపినా ప్రోత్సహించినా చట్టం ప్రకారం రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు ఒక లక్ష రూపాయలు వరకు జరిమానా విధించబడునన్నారు. అలాగే బాలికలకు స్వీయ రక్షణ, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, బాలికల విద్య పోషణ ప్రాముఖ్యత గురించి తెలియజేయడమైనది. అలాగే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు బాలికలను ప్రోత్సహించి వారు ఏ రంగంలో ఆసక్తి చూపితే ఆ దిశగా ముందుకు సాగేందుకు సహకరించాలన్నారు. బాలికల హక్కుల అర్థం బాలిక పుట్టిన క్షణం నుండి ఆమెకు లభించే హక్కులను బాలికల హక్కులు అంటారు. వీటిలో విద్య హక్కు ఆరోగ్యం మరియు పోషకాహారం హక్కు రక్షణ మరియు భద్రత హక్కు వ్యక్తిగత అభివృద్ధి హక్కు వివక్ష లేకుండా సమాన అవకాశాలు పొందే హక్కు ఆమె పెద్దయినా చిన్నదైనా సమాజం ఇచ్చే గౌరవం, భద్రత అనేవి ఆమె హక్కులు అని గుర్తు చేశారు. బాల్య వివాహం అర్థం 18 సంవత్సరాల కంటే తక్కువ వయసులో అమ్మాయి లేదా 21 సంవత్సరాల కంటే తక్కువ వయసులో అబ్బాయిని వివాహం చేయడాన్ని బాల్యవివాహం అంటారు. బాల్యవివాహం వల్ల కలిగే అనర్థాలు విద్య ఆగిపోవడం ఆరోగ్య సమస్యలు మానసిక ఒత్తిడులు భవిష్యత్తులో అవకాశాలు కోల్పోవడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ ప్రిన్సిపల్ కమలమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, ఎంపీసీ రంగయ్య, అంగన్వాడీ సిబ్బంది అరుణ, మంజులబాయి, శైలజ పాల్గొని బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.

## మహాత్మా గాంధీ జాతీయ
# ఉపాధి హామీ పథకంను సద్వినియోగం చేసుకోండి



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా శనివారం నాడు 11 గ్రామ పంచాయతీలో గ్రామసభను నిర్వహించారు. అందులో భాగంగా వలస గ్రామ సచివాలయ కార్యాలయం నందు సర్పంచ్ జితేంద్ర నాగవేణి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించి, ప్రతి జాబ్ కార్డుకు ఈ కేవైసీ ఐరిస్ ప్రక్రియ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం అధ్యక్షుడు గణేష్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో చాలామంది ఉపాధికూలీలు పేర్లను మరణించిన వారు డబుల్ ఎంట్రీ పేర్లు, ఇతర కారణాలతో తొలగించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు నేడు గ్రామసభను నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో రామారావు ఏపీఓ శివన్న తెలియజేశారు. నేపథ్యంలో ఈ కేవైసీను నుంచి తొలగించిన జాబితా పై అభ్యంతరాల స్వీకరణ, కొత్త జాబ్ కార్డు ఉపాధి హామీ పనుల కల్పన కోసం దరఖాస్తులు స్వీకరణకు ఉదయం 10 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అన్ని గ్రామా సచివాలయాల్లో గ్రామసభను నిర్వహించినట్లు ప్రభుత్వం నిర్ణయం మేరకు 11 గ్రామ సచివాలయాల్లో గ్రామ సభను అత్యధికంగా ఉపాధి హామీ కూలీలు జాబు కార్డులకు అత్యధికంగా మండలంలో 200 దరఖాస్తులు వచ్చినట్లు ఏపీవో శివన్న తెలియజేశారు. ఈ విధంగా కొత్త పనులకు మండలంలోని కాంపోజిట్ సోకుఫిట్, ద గౌట్ పాండు, ఫారం ఫండ్, పరుకులేషన్ పాండ్, ఎస్సీ ఎస్టీలకు ల్యాండ్ లెవెలింగ్ వంటి పనుల కోసం దరఖాస్తు వచ్చినట్టు సాంకేతిక సహాయకులు తెలియజేశారు. ఉపాధి పనికి నిమిత్తం 20 మందికి డిమాండును ఇవ్వడం జరిగిందని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల సొసైటీ అధ్యక్షుడు గణేష్, సర్పంచ్ హితేంద్ర,పంచాయతీ కార్యదర్శి వీర కరియప్ప, వెల్ఫేర్ అసిస్టెంట్ నిర్మల, అగ్రికల్చర్ అసిస్టెంట్ మౌనిక, డిజిటల్ అసిస్టెంట్ షేక్షావలి, రెవెన్యూ సెక్రెటరీ రవి, బిఎస్ నాగరాజు, మీసేవ నిరంజన్, ఆయకట్ట సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి ,టెక్నికల్ అసిస్టెంట్ ఈరన్న,ఫీల్డ్ అసిస్టెంట్ దేవరాజు, నాగేంద్రప్ప, శంకరప్ప హనుమంతరాయ, కొండప్ప, వెంకటేష్, ఈరమల్లప్ప, లక్ష్మీదేవి మరియు ఉపాధి కూలీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్థలముండి ఇల్లు కట్టుకునే వారికి
## ఈనెల 30న చివరి అవకాశం..

**ధర్మవరం నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి.**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో స్థలం. ఉండి ఇల్లు కట్టుకునే వారికి ఈనెల 30వ తేదీ చివరి అవకాశం అని ధర్మవరం నియోజకవర్గ కస్టర్ ఇన్చార్జ్ మహేష్ చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ పరిటాల శ్రీరామ్ ,ఆదేశాలతో గ్రామపంచాయతీలోని టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు పంచాయతీ నేతలు సమన్వయంతో హౌసింగ్ లబ్ధిదారుల చేత వెంటనే ఆయా సచివాలయాల్లో దరఖాస్తు చేసుకునే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్లూరు సహకార సంఘం చైర్మన్ మేకల రామాంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి విజయ సారధి, ఏలుకుంట్ల రమణ, చింతలపల్లి ఉపసర్పంచ్ నాగేంద్రప్రసాద్, రామకృష్ణ, అమర, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

.

## సువర్ణ భారతీ కళాశాల ఆధ్వర్యంలో
## సేవకర్త నాగన్నకు సత్కారం



హిందూపురం మేజర్ న్యూస్ గత 40 సంవత్సరాలుగా సత్య సాయి బాబా సేవాస్ఫూర్తితో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పూజారి నాగన్నను హిందూపురం పట్టణంలోని సువర్ణ భారతి కళాశాల ప్రిన్సిపల్ నీలకంఠారెడ్డి, పరిపాలన అధికారి అనిల్ కుమార్ , కళాశాల సిబ్బంది రాము, స్వామి తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నీలకంఠారెడ్డి, అనిల్ కుమార్ మాట్లాడుతూ సత్య సాయి జిల్లా పుట్టపర్తి లో సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి, సత్య సాయి బాబా సేవా స్ఫూర్తితో పూజారి నాగన్న ను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు, అదేవిధంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిర్వహించడానికి ఆ స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా పూజారి నాగన్న పై ఉండాలని ఆకాంక్షించారు.

## దళితులను చైతన్య పరచడమే మా కర్తవ్యం



నార్పల మేజర్ న్యూస్ గ్రామీణ ప్రాంతాలలో దళితులను ఆర్థిక, సామాజికంగా, న్యాయ పరంగా చైతన్యవంతులు చేయడమే ప్రధాన లక్ష్యంగా ఎం.హెచ్.పి.ఎస్ రాయల సీమ జిల్లాల ఇంచార్జీ చీమల నల్లప్ప పేర్కొన్నారు. నార్పల మండలలో శనివారం ఎం హెచ్ పీఎస్ మండల నూతన కమిటీ ఎంపికైన సందర్భంగా ఉన్నతస్థాయి నాయకులకు నూతన కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నార్పల మండల ఏం.హెచ్ పి ఎస్ కమిటి సాకే నాగభూషణం ఆధ్వర్యంలో నుతన ఆధ్యకులు పంచాయితీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాయల సీమ జీల్లాల ఇంచార్జ్ చీమల నల్లప్ప మాట్లాడుతూ దళితల హక్కులు హరించిపోతున్నాయని నేటి ఆధునిక యుగంలోనూ వారి పరిస్థితి ఎక్కడ పడ్డ గొంగళి అక్కడే ఉన్నట్లు మారిందన్నారు. దళితుల హక్కుల కోసం పోరాటం చేస్తామన్నారు. ప్రస్తుతం నార్పల మండలంలో దలితులపై అగ్రవర్ణాల దాడులు ఎక్కువయ్యాయన్నారు. వాటికి దళితులంతా ఏకమై అగ్ర వర్ణదాడులకు అడ్డుకట్ట వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పుల్లప్ప, హనుమంతు, ఎం హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు పెద్దన్న, మండల ప్రధానకార్యదర్శి రాగోపాల్, దళితుల మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వెంటనే ఉపసంహరించుకోవాలి

### వైయస్సార్ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో వైయస్సార్ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో సప్తగిరి డిగ్రీ కళాశాలలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ యువజన విభాగం అధ్యక్షులు మనోజ్ (మింటు) వైయస్సార్ సంఘం విభాగం జిల్లా ఉపాధ్యక్షులు కదిరిష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 10 మెడికల్ కళాశాలను ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) విధానంలో నిర్వహిస్తామని క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించడం సరికాదని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెడికల్ కళాశాలన్నింటిని ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత 18 నెలలుగా తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వల్ల వైద్య విద్యను వ్యాపారమయం చేసి కార్పొరేట్ కబంధహస్తాల చేతుల్లో పెడుతున్నారని మండిపడ్డారు. మెడికల్ కళాశాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించలేమని జాతీయ మెడికల్ కౌన్సిల్‌కి లేఖ రాయడం వల్ల 2024 – 25 విద్యా సంవత్సరంలో 1800 మెడికల్ సీట్లు రాష్ట్రంలో పేద విద్యార్థులు కోల్పోయిన పరిస్థితి ఉందన్నారు. మెడికల్ కళాశాల భూముల్ని 66 సంవత్సరాలకు కార్పొరేట్ వ్యక్తులకు లీజుకిస్తున్నారు. అదేవిధంగా రాష్ట్రంలో విశాఖలో గూగుల్ కంపెనీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి రాయితీ ఇచ్చి ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తున్నారు కానీ ప్రభుత్వ మెడికల్ కళాశాలలు నడపడానికి డబ్బులు లేవని చెప్పడం దుర్మార్గమన్నారు. ఈ నిర్ణయాలు సరైనవి కాదని తక్షణమే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ కళాశాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ యువజన విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నాడు కుందుర్పిలో నేడు కుప్పంలో విలువలబడులు

### సీఎం సతీమణి నారా భువనేశ్వరి ప్రారంభించిన విలువలబడులు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు విద్యతో పాటు విలువలను కూడా అందించాలన్న కుందుర్పి నివాసి, ప్రముఖ గాయకుడు, ప్రకృతి ప్రేమికుడు లెనిన్ బాబు కుందుర్పి మండలంలో గత రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించిన విలువల బడులు నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గంలో ఏర్పాటు చేశారు. నేటి కంప్యూటర్ సమాజంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చదివేకాదు, సంస్కారం, విలువలతో కూడిన విద్యను అందించాలన్న మంచి లక్ష్యంతో కుందుర్పి మండల వ్యాప్తంగా గత రెండు సంవత్సరాల క్రితం సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, గాయకుడు లెనిన్ ఆధ్వర్యంలో 23 విలువల బడులను ప్రారంభించారు. వాటి స్ఫూర్తితో రెండు తెలుగు రాష్ట్రాలలోని ప్రధానమైన వ్యక్తుల దృష్టి తాకాయి. అందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్, నారాభువనేశ్వరి కుప్ప%శీ%లో విలువల బడులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంపట్ల, సమాజ అభివృద్ధి పట్ల, నేటి కంప్యూటర్ సమాజంలో కాలుష్యాన్ని నివారించి, మంచి వాతావరణం కల్పిసీజలన్న మంచిలక్ష్యంతో గాయకుడు లెనిన్ బాబు ఆలోచనలతో విలువలబడులు ఏర్పాటు చేయడం చాలా సంతోషమన్నారు. ఈ విలువలు బడుల ద్వారా కల్మషంలేని విద్యార్థులను, సంస్కారం, విలువలు కలిగిన విద్యనందిస్తూ రాబోయే బావి తరాలకు ఉన్నతవంతమైన నాయకులుగా తయారు చేసే ఈ మహోన్నత కార్యక్రమం మరింతగా విస్తరించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాయకుడు, ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు లెనిన్ బాబు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, అనేక మంది పెద్దలు, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## వికలాంగులపై కఠినంగా వ్యవహరించిన అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలి

### బాధిత వికలాంగులకు క్షమాపణ చెప్పాలి

### కళ్యాణదుర్గం నియోజకవర్గ వికలాంగుల సంఘం డిమాండ్

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన వడ్డే గోపాల్, బోయ నాగరాజు వికలాంగుల బస్ పాస్ కోసం ఆర్టీసీ బస్ స్టాండుకు వెళ్ళడం జరిగింది. అక్కడ ఉన్న హెడ్ క్లర్క్ శివప్రసాద్ దగ్గరికి వెళ్ళి తమ సర్టిఫికెట్లు అన్ని జత చేసి వారికి ఇవ్వడం జరిగింది. అన్ని చూసిన శివప్రసాద్ మీకు పాసు ఇవ్వను అని అన్నాడు. ఎందుకు అని అడిగితే కోపంతో వారిని కించపరిచే విధంగా మాట్లాడుతూ నానా దుర్భాషలాడడం జరిగింది. ఆవేదన గురైన ఈ విషయంపై స్పందించిన వికలాంగుల నాయకులు నేడు ఆర్టీసీ బస్ స్టాండుకు వెళ్ళడం జరిగింది. అక్కడ శివ ప్రసాద్ లేకపోవడంతో వారికి ఫోన్ చేసి జరిగిన విషయంపై మాట్లాడే ప్రయత్నం చేస్తే వారితో కూడా నిర్లక్ష్యంగా మాట్లాడడం జరిగింది.

ఇక ఏమీ చేయలేని పక్షంలో తమ హక్కుల కోసం ఆర్టీసీ బస్ స్టాండు పక్కన ఉన్న హిందూపురం వెళ్ళే రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టాడం జరిగింది ఒక అరగంట తర్వాత అక్కడికి చేరుకున్న పోలీసులు సిఐ హరినాథ్ ఫోన్ లో మాట్లాడుతూ మీ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుని వారి ఎఫ్ఐఆర్ చేస్తామని హామీ ఇవ్వడంతో వారి పట్ల గౌరవంతో అక్కడ ధర్నాని విరమించి పోలీసు స్టేషన్ కు చేరుకుని హెడ్ క్లర్క్ శివ ప్రసాద్ పై రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది.

## నేడే ఖాదర్ వలి సంపూర్ణ ఆరోగ్యం అవగాహన కార్యక్రమం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈరోజు(ఆదివారం) సాయంత్రం 6గంటలకు మండల పరిధిలోని ఎనుముల దొడ్డి విలువలబడిలో ప్రముఖ ఆహార – ఆరోగ్య నిపుణులు, మిల్లెట్ మ్యాన్ ఆఫ్ ఇండియా, పద్మశ్రీ డాక్టర్ ఖాదర్ వలిచే "సిరి ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం" అవగాహన కార్యక్రమం ఏర్పాట్లు చేశామని, సిరిధాన్యాల ప్రాముఖ్యత, వాటి ద్వారా దీర్ఘకాలిక అనారోగ్యాల నివారణ, సహజ జీవనశైలి విషయాలను డాక్టర్ ఖాదర్ వలి వివారిస్తారని, ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు లెనిన్ బాబు తెలిపారు.

## సిఐటియు ఆధ్వర్యంలో శ్రీరామ్ రెడ్డి తాగునీటి పథకం కార్మికులు నిరసన నిరాహార దీక్ష



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కొన్ని సంవత్సరాల నుండి శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి పథకం ద్వారా మంచినీరు అందించే కార్యక్రమం జరుగుతుంది. శ్రీరామ్ రెడ్డి తాగునీటి పథకంలో పనిచేసే కార్మికులకు కాంట్రాక్టర్ల ద్వారా అందించే జీతాలు సకాలంలో చెల్లించక చాలా ఇబ్బంది పడుతుంటారు. ఇప్పుడు గత ఆరు రోజులుగా శ్రీ రామ్ రెడ్డి త్రాగు నీటి పథకం కార్మికులు సకాలంలో వేతనాలు ఇవ్వాలని, కార్మికులపై కాంట్రాక్టర్ వేధింపులాపాలని, పలు సమస్యలపై రిలే నిరాహార దీక్షలు చేస్తున్న కార్మికులకు మద్దతుగా ఎస్సీ ఎస్టీ జేఏసీ తాలూకు అధ్యక్షులు చెలమప్ప, ఎస్సీ ఎస్టీ జేఏసీ కంబదూరు మండల అధ్యక్షులు కూరాకులపల్లి గోపాల్, చిన్న మల్లి శ్రీరాములు, తదితరులు కార్యక్రమంలో పాల్గొని మద్దతు పలికారు.

## బాలుర వసతి గృహంలో కంటి వైద్య పరీక్షలు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని దొడగట్ట రోడ్డులో గల బాలుర వసతి గృహములో విద్యార్థులం దరికీ కంటిడాక్టర్ రమణ ఆధ్వర్యంలో కంటి పరీక్షలను నిర్వహించడం జరిగినది. ఇందులో విద్యార్థులకు దృష్టిలోపం ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి తగిన చికిత్స అందించడం జరిగినది. ఈ కార్యక్రమం స్థానిక వసతి గృహ సంక్షేమ అధికారి సి నాగరాజు ఆధ్వర్యంలో జరిగినది. మొత్తం 125 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగినది. డాక్టర్ రమణ కంటి డాక్టర్ మాట్లాడుతూ జ్ఞానేంద్రియాలు అతి ముఖ్యమైనది. కన్ను కనుక దానిని అత్యంత జాగ్రత్తగా చూసుకోవాల్సినటువంటి బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని తెలియజేశారు కొన్ని అని వారి కారణాలవల్ల చూపు కోల్పోతే దాని పరిణామం చాలా తీవ్రంగా ఉంటుందని విద్యార్థులకు వివరించడం జరిగినది.

## బెలుగుప్ప గ్రామంలో ఉపాధి హామీ గ్రామసభ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో వన్నూరు స్వామి కట్టమీద ఉపాధి హామీ గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభ ఏపీవో మురళీకృష్ణ టెక్నికల్ అసిస్టెంట్ అవినాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఏపీవో మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు సంవత్సరంలో మూడు నెలలకు ఒకసారి జాబ్ కార్డులను పున:పరిశీలన జరుగుతుందని, అందులో శాశ్వతంగా ఊరు వదిలి వెళ్ళిన వారి జాబ్ కార్డులను తొలగిస్తామని, 18 సంవత్సరాల నిండినవారు జాబ్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తులను పరిశీలించి జాబ్ కార్డు జారీ చేస్తామని, జాబ్ కార్డు లో ఉన్న వారందరికీ పనులు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎల్ లు ఎర్రి స్వామి, శివ, నోమేష్, చంద్ర, గ్రామ ప్రజలు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 24 నుంచి 29వ తేదీ వరకు రైతన్నా మీకోసం వ్యవసాయ కుటుంబాలకు పంచ సూత్రాలపై అవగాహన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ నెల 24 నుంచి 29 వ తేదీ వరకు అన్ని రైతు సేవా కేంద్రాల్లో రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు తెలిపారు. శనివారం రైతన్నా – మీకోసం కార్యక్రమానికి సంబంధించి వివరాలను ఏవో రామకృష్ణుడు వెల్లడించారు. రైతు సేవా కేంద్రం సిబ్బంది సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రతిరోజు 90 వ్యవసాయ కుటుంబాలకు లాభసాటి వ్యవసాయానికి అనుసరించే పంచ సూత్రాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అగ్రి టెక్ పై అవగాహన, ప్రకృతి సేద్యానికి ప్రభుత్వం నుంచి అందించే ప్రోత్సాహం, పురుగు మందులు అధికంగా వాడడం వలన కలిగే నష్టాలను రైతులకు వివరిస్తున్నట్లు తెలిపారు. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు విదేశాల్లో ఉండే డిమాండు పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. రైతన్నా – మీకోసం లో భాగంగా ఏపీ ఏ ఐ ఎం ఎస్ అనే యాప్ ను తీసుకొచ్చినట్లు, రోజు 90 కుటుంబాల చొప్పున వారి కుటుంబ ఫోటోను యాప్ లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. రైతన్నా – మీకోసం నవంబర్ 29 తేదీతో ముగుస్తుందని, డిసెంబర్ మూడవ తేదీ వ్యవసాయ సిబ్బంది రైతులతో సమీక్షించి అవసరమైన ప్రణాళికలు తయారు చేసుకోవలసి ఉంటుందన్నారు.

## హరిజన ఉలెప్ప వజ్రమ్మ మృతదేహానికి నివాళులర్పించిన గుండిగానిపల్లి గ్రామ తెదేపా నాయకులు



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** బ్రహ్మసముద్రం మండలం గుండిగానిపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన హరిజన ఉలెప్ప అంజినప్ప భార్య వజ్రమ్మ అనారోగ్య కారణంతో మృతి చెందటంతో ఎమ్మెల్యే శ్రీ అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో బ్రహ్మసముద్రం మండల పార్టీ అధ్యక్షుడు పాలబం డ్ల శ్రీరాములు ఆధ్వర్యంలో హరిజన ఉలెప్ప వజ్రమ్మ మృతి పట్ల నివాళు లర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి దహన సంస్కారాల కు గాను గిడ్డనీలప్ప గారి రామచంద్రప్ప రూ.5000లు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కురుగౌడ, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నాగిరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు శివలింగప్ప, డీలర్ కేశవర్ధన్ గౌడ్, ఐ టిడిపి మండల అధ్యక్షుడు బజ్జన్నగౌడ, గ్రామ కార్యదర్శి రవీంద్ర, తిప్పేస్వామి, రామాంజనేయులు పాల్గొన్నారు.

# హెచ్.ఐ.వి.తో జీవిస్తున్న వారికి అండగా నిలుద్దాం

**డీ ఎం అండ్ హెచ్ ఓ డా. ఈబి దేవి**




అనంతపురం, మేజర్ న్యూస్,ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ గారి ఆదేశాల మేరకు హెచ్ఐవి తో జీవిస్తున్న మరియు ప్రభావిత పిల్లలతో వారి అవసరాల పై సమీక్షించారు. బుడ్డప్ప నగర్ లోని మై భారత్ (నెహ్రూ యువ కేంద్ర) కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం జరిగింది. దీనికి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఈబి దేవి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెచ్.ఐ.వి. జీవిస్తున్న పిల్లలు ఆత్మ న్యూనతకు లోనవకుండా వారి చదువుపై దృష్టి సారించాలని సూచించారు. హెచ్.ఐ.వి అనేది ఇప్పుడు చికిత్స అందుబాటులో ఉన్న వ్యాధి అని, చికిత్సా సంబంధ విషయాలలో ఏవైనా అనుమానాలు, ఇబ్బందులు ఉన్నట్లయితే %ూూ=% కేంద్రం వైద్యాధికారిని సంప్రదించాలని సూచించారు. జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ హెచ్.ఐ.వి అనేది భయపడవలసిన వ్యాధి కాదని, డయాబెటిస్, హైపర్ టెన్షన్ వంటి వ్యాధుల్లాగే దీర్ఘకాలిక వ్యాధి అని తెలిపారు.

విద్యాశాఖ నుండి హాజరైన డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యాసంబంధ విషయాలలో హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న పిల్లలకు ఎటువంటి సహకారం కావాలన్నా అందించేందుకు తమ శాఖ ఎప్పుడు అందుబాటులో ఉంటుంది తెలిపారు. కేవలం చదువు మాత్రమే ఒక వ్యక్తిని ఉన్నత స్థానంలో నిలబెడుతుందని, కాబట్టి హెచ్ఐవితో జీవిస్తున్న విద్యార్థులు చదువుపై దృష్టి ఉంచాలని కోరారు. మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి హాజరైన అనంతపురం అర్బన్ సిడిపిఓ అనూరాధమ్మ మాట్లాడుతూ తమ శాఖ ద్వారా అందిస్తున్న పథకాలను వివరించారు. ప్రతి ఒక్కరూ సమతుల, పోషకాహారం తీసుకోవాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు. తెలుగు నెట్వర్క్ ఆఫ్ పాజిటివ్ పీపుల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ వీరాంజనేయులు మాట్లాడుతూ తమ సంస్థ గత 20 సంవత్సరాలుగా హెచ్ఐవితో జీవిస్తున్న వారి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకొని వారి యొక్క జీవన స్థితిగతులను మెరుగుపరిచేందుకు కృషి చేస్తుందని, హెచ్ఐవి తో జీవిస్తున్న పిల్లలు ఎటువంటి సమస్యలు ఉన్న తమ సంస్థ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకటరత్నం, సూపర్వైజర్ జీవీ రమణ, క్లస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ %జుఎ% రమణ, అనంత నెట్వర్క్ జిల్లా ప్రెసిడెంట్ రామకృష్ణారెడ్డి, రామాంజనేయులు, వారి సిబ్బంది, లింక్ వర్కర్ స్కీం డి ఆర్ పి రమేష్ యాదవ్, రిడ్స్ పి యు ప్రాజెక్టు మేనేజర్ నరేష్, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 11 గ్రామ సచివాలయాల్లో ఉపాధి హామీ పథకంలో గ్రామసభలు



అమరాపురం మేజర్ న్యూస్ 11 గ్రామపంచాయతీలో గ్రామసభను నిర్వహించారు, ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు స్వస్తి పలకడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం లో శ్రామికులతో ఈ కేవైసీ ఐరిస్ ప్రక్రియ చేపట్టింది. ఈ నేపథ్యంలో చాలామంది కూలీలు పేర్లను, మరణించిన వారు డబుల్ ఎంట్రీ పేర్లు, వలస వెళ్లిన వారు ఇతరాత్ర కారణాలతో తొలగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు నేడు గ్రామసభను నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో రామారావు ఏపీఓ శివన్న తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఈ కేవైసీను నుంచి తొలగించిన జాబితా పై అభ్యంతరాల స్వీకరణ, కొత్త జాబ్ కార్డు ఉపాధి హామీ పనుల కల్పన కోసం దరఖాస్తులు స్వీకరణకు ఉదయం 10 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అన్ని గ్రామా సచివాలయాల్లో గ్రామసభను నిర్వహించినట్లు ఎంపీడీవో రామారావు తెలియజేశారు. ప్రభుత్వం నిర్ణయం మేరకు 11 గ్రామ సచివాలయాల్లో గ్రామ సభను అత్యధికంగా ఉపాధి హామీ కూలీలు జాబు కార్డులకు అత్యధికంగా మండలంలో 200 దరఖాస్తులు వచ్చినట్లు ఏపీవో శివన్న తెలియజేశారు. అదేవిధంగా వలస గ్రామ సచివాలయంలో గ్రామ సభలో గ్రామస్తులు ఆంధ్ర నుంచి కర్ణాటక బార్డర్ కున్న లింకు రోడ్డులను ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు చేయించి రోడ్డును ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ విధంగా కొత్త పనులకు మండలంలోని కాంపోజిట్ షోకు ఫిట్, ద గౌట్ పాండు, ఫారం ఫండ్, పరుకులేషన్ పాండ్, తదితర వాటి పనుల కోసం దరఖాస్తు వచ్చినట్టు సాంకేతిక సహాయకులు తెలియజేశారు. ఉపాధి హామీ ప్రతిరోజు పని నిమిత్తం 20 మందికి డిమాండును ఇవ్వడం జరిగిందని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఓంకార స్వామి, క్లస్టర్ కన్వీనర్ కృష్ణమూర్తి, యూనిట్ ఇన్చార్జ్ రంగస్వామి, పంచాయతీ కార్యదర్శి నరేష్ బాబు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు నలిన, విద్య మరియు నాయకులు పంచాయతీ కన్వీనర్ తిప్పజ, మాజీ సర్పంచ్ కుమారస్వామి, దయానంద, కెంకెర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దివంగత ప్రభాకర్ రెడ్డి కుమారుడు లింగే గౌడు, ప్రభాకర్, ఓబులేసు, ఫీల్డ్ అసిస్టెంట్ లు చంద్రప్ప, గౌడ్ రంగప్ప, సిబ్బంది సహాయకుడు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రిని కలిసిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకత్వం

**మెడికల్ కళాశాల పిపిపి విధానాన్ని ప్రైవేటీకరణ విరమించుకోవాలని ఈ అంశంపై సానుకూలంగా స్పందించని నారా లోకేష్**




అనంతపురం విద్య మేజర్ న్యూస్ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని ఉండవల్లి లోని తన నివాసంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకత్వం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కుల్లాయిస్వామి మాట్లాడుతూ.. విద్యాసంస్థలలోకి విద్యార్థి సంఘాలు అనుమతించకుండా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సర్క్యులర్ ని వెనక్కి తీసుకొని కొన్ని సవరణలు చేస్తామని నారా లోకేష్ తెలిపారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు త్వరలో విడుదల చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిల పేరుతో రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలలో కానీ డిగ్రీ కళాశాలలో కానీ ఏ విద్యార్థికైనా సర్టిఫికెట్లు ఇవ్వకపోయినా ఎగ్జామ్ ఫీజు కట్టించుకోకపోయినా తమ దృష్టికి తీసుకువస్తే ఆ కళాశాలను వెంటనే సీజ్ చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. . రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్స్ విద్యార్థులకు మేస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచుతామని హామీ ఇచ్చారన్నారు,ఖాళీగా ఉన్నటువంటి వార్డెన్ ట్యూటర్ కమాటి పోస్టులు కూడా త్వరలో భర్తీ చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు నాలుగు వేలకు పైచిలుకు త్వరలో భర్తీ చేయడానికి శ్రీకారం చూస్తామని ఏఐఎస్ఎఫ్ నాయకులకు తెలియజేశారు. జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని తీసుకొచ్చిన డిమాండ్ రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు. కార్పొరేట్ విద్యా సంస్థలలో లక్షల రూపాయలు ఫీజులు దండుకొని విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించకుండా ఉన్న ఏ విద్యాసంస్థ అయినా మా దృష్టికి తీసుకువస్తే వాటిపైన కచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల సమయాన్ని పాత విధానంలో కొనసాగించాలని తీసుకొచ్చిన చర్చలో త్వరలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ పిపిపి విధానాన్ని రద్దు చేయాలని విద్యార్థి సంఘాలు తీసుకువచ్చిన డిమాండ్ ను, 107, 108 జీవోలను రద్దు అంశంపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ అంశం పైన ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితులలో చేయలేమని తెలపడం జరిగిందన్నారు దీనిపైన విద్యార్థి సంఘాలుగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. రాష్ట్రంలో విద్యా రంగంలో ఉన్న పలు సమస్యలపై విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ తో సుదీర్ఘంగా రెండు గంటల పాటు ఏఐఎస్ఎఫ్ వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు చర్చించారని పేర్కొన్నారు.

## నూతన తెదేపా కన్వీనర్ వన్నారెడ్డిని సన్మానించిన కూటమి నాయకులు



**కనేకల్, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల నూతన కన్వీనర్గా ఎర్రగుంట అక్కిరెడ్డి వన్నారెడ్డి నియామకాన్ని పురస్కరించుకుని శనివారం కూటమి నాయకులు ఆయన నివాసంలో ఘనంగా సన్మానం చేశారు. పూలమాలలు వేసి శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వన్నారెడ్డి బాధ్యతలు స్వీకరించడంతో మండల అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి, కనేకల్ మండలాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు వన్నారెడ్డి కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తంచేశారు. స్థానిక సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనేకల్ మండలం బీజేపీ అధ్యక్షులు కురుబ తిప్పేస్వామి, రచుమర్రి పంచాయతీ సర్పంచ్ పి. రుద్రముని, స్టోర్ డీలర్ వస్కేరప్ప, టిడిపి సీనియర్ నాయకులు వై తిప్పేస్వామి, నాగేష్, దురుగన్న, మొండి శివన్న, విరుపాక్షి, కోరి తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల మందపై వాహనం దూసుకుని వెళ్లి గొర్రెల మృతి



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా బొమ్మనహాల్ మండలం నేమ కళ్ళు గ్రామ సమీపంలో అర్ధ రాత్రి గొర్రెల మందపై గుర్తు తెలియని వాహనం దోచుకొని వెళ్లి 9 గొర్రెలు మృతి చెందగా 15 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. డి. హిరేహాల్ నుంచి నేమకల్లు వైపు వస్తూ ఉండగా అర్ధరాత్రి సమయంలో మేము కలవవైపు నుంచి ఎదురుగా వస్తున్న వాహనం ఒక్కసారిగా గొర్రెల మందపై దూసుకుని వెళ్ళింది వాహనం ఆపకుండా వైపు వెళ్లినట్లు బాధ్యతలు తెలిపారు. ఈ మేరకు బొమ్మనహాల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వెంటనే ఎస్ఐ నబి రసూల్ విచారణ చర్యలు చేపట్టారు సిసి పుటే జిల్లా ద్వారా రాత్రి వేళలో వెళ్ళిన వాహనాలను తనిఖీ చేస్తున్నారు. రైతుకు లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాదితులు కోరారు.
లిక్లస్టర్ కాంప్లెక్స్ సమావేశంలి లిసందర్శనలి

## అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వేణుగోపాల్



**కూడేరు మేజర్ న్యూస్:** –కూడేరు మండల పరిధిలోని ఉన్నత పాఠశాల యందు జరిగిన క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాన్ని అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వేణుగోపాల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు ఈ సమావేశాలు ఉపాధ్యాయులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయని విద్యార్థుల్లో సంపూర్ణ పరిజ్ఞానాన్ని పెంపొందించేలా మరియు ఇక్కడ జరిగిన విషయాలు అంశాలు తరగతి గదిలో కచ్చితంగా అమలుపరచాలని తెలియజేశారు ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రాబోవు డిసెంబర్ నుంచి నేను నూరు రోజుల పాఠ్యాంశ ప్రణాళిక రాష్ట్ర అధికారుల నుంచి సమాచారం వస్తుందని దానికి ఉపాధ్యాయులు అందరూ సిద్ధంగా ఉండాలని తెలిపారు అన్నారు ఫండమెంటల్ లిటరరీ మరియు న్యూమరారి అనే వినూత్నమైన కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాలలో ప్రవేశపెట్టడం జరిగిందని ఈ కార్యక్రమం నిపుణభారత్ అనే కేంద్ర ప్రభుత్వం యొక్క కార్య క్రమం మంగా చెప్పుకోవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు పునాది అభ్యసనా ఫలితాలను సాధించే దిశగా ఈ కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల గైర్హాజరు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రాథమిక ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయుల మీద ఉందని తెలిపారు. కార్యక్రమంలో ప్రదానో పాధ్యులు శ్రీదేవి ఆంజనేయులు, శంకర్ గాయత్రి, ధనుంజయ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హంసా సర్వసభ్య సమావేశం

అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 22: అనంతపురం నగరంలోని డి ఎం హెచ్ ఓ. కార్యాలయ సభాభవనం లో, ఏపీ హంస జిల్లా సర్వ సభ్య సమావేశం 22-11-2025న నిర్వహించబడింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఆరవ పాల్, రాష్ట్ర కోశాధికారి శ్రీనివాస్, గుంటూరు హంస అధ్యక్షుడు నాగ వర్ధన్, కృష్ణా జిల్లా హంస అధ్యక్షుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఆరవ పాల్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో ఎఫ్ ఆర్ ఎస్ హాజరు విధానం ఉద్యోగులపై తీవ్రమైన భారం అయ్యిందని, దీని వల్ల ఫీల్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తీవ్ర రూపం దాల్చాయని పేర్కొన్నారు. ఈ విధానం కారణంగా అనేక మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉండటం ఆందోళనకరం అని తెలిపారు.
ఎఫ్ ఆర్ ఎస్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే పునరాలోచించాలని, లేనిపక్షంలో ఉద్యోగులు ఆందోళన కార్యక్రమాలకు దిగాల్సి వస్తుందని వర్క్ ఫర్ రూల్ విధానాన్ని అమలు చేస్తామని హెచ్చరించారు. ఆఫీసుల్లో పనిచేసే వైట్ కాలర్ ఉద్యోగుల తీరులో ఫీల్డ్ ఉద్యోగులను అంచనా వేయడం సరికాదన్నారు.అలాగే "రీ-డిప్లాయ్‌మెంట్" పేరుతో ఉద్యోగులను బానిసలకంటే హీనంగా ఉపయోగించుకోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తూ జీతం ఒకచోట, పనిచేయాల్సిన స్థలం మరోచోట ఉండటం వల్ల ఉద్యోగులు తమ స్వదేశంలోనే విదేశీయుల్లా బ్రతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని అలాగే కొన్ని వందల మంది ఉద్యోగుల ప్రమోషన్ కోల్పోయి ఒకే క్యాడర్ లో రిటైర్మెంట్ అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మా హంస అసోసియేషన్ పూర్తిగా డిపార్ట్‌మెంటల్ సర్వీస్ ఆర్గనైజేషన్ మాత్రమే అని, మరే ఇతర సంఘానికి పోటీ కాదని స్పష్టం చేశారు. కొంతమంది కుట్రదారులు ఉద్దేశ్యపూర్వకంగా సంస్థ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని సరైన సమయంలో వారికి బుద్ధి చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన విమర్శించారు.సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు షఫీ అధ్యక్షత వహించగా, అనంతపురం జిల్లా కార్యదర్శి సంగ వెణుగోపాల్ అతిథులను వేదికపైకి ఆహ్వానించారు.

**సమావేశంలో పాల్గొన్న ఇతర నాయకులు:**

రాష్ట్ర ఉపాధ్యక్షులు:
మల్లేపల్లి పామన్న
జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్:
పి. లక్ష్మి
జిల్లా కోశాధికారి: పి.వి. కృష్ణమూర్తి
ఉపాధ్యక్షులు: అరుణ కుమారి
జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ:
డి. మహేంద్ర బాబు
గుత్తి తాలూకా:
సంయుక్త కార్యదర్శులు:
మహబూబ్ భాష, పి. లత
ఉపాధ్యక్షుడు: పి. ఈశ్వరయ్య
సి. వాణి నాయుడు
టీ హంస:
అధ్యక్షుడు: కె. కుళ్లాయ్ బాబు
కార్యదర్శి: పి. భక్తర్ వలీఖాన్
కోశాధికారి: బి. ఎల్లప్ప
సంయుక్త కార్యదర్శి:
కె. సుదర్శన్ రెడ్డి
ఆర్గనైజింగ్ సెక్రటరీ:
యస్. లోకేశ్వర్ రెడ్డి
ఉపాధ్యక్షులు:
పి. నాగలక్ష్మి, కె. గిరిధర్ రెడ్డి
సిటీ సంయుక్త కార్యదర్శి: యస్. మంజుల
ఉపాధ్యక్షుడు: కె. రామాంజినేయులు
ఉరవకొండ తాలూకా:
అధ్యక్షుడు: సి. శ్రీనివాసులు
కార్యదర్శి: నూర్
గుత్తి తాలూకా:
అధ్యక్షుడు: పి.వి. రాఘవ రెడ్డి
కార్యదర్శి: విజయ ప్రసాద్
జాయింట్ సెక్రటరీ: చెన్నకేశవులు
ఉపాధ్యక్షులు: శ్రీరామి రెడ్డి
ఆర్గనైజింగ్ సెక్రటరీ:
ప్రసన్న కుమార్
పెనుకొండ తాలూకా:
అధ్యక్షుడు: అనిల్ నాయక్
తాడిపత్రి తాలూకా:
అధ్యక్షురాలు: శాంతమ్మ
కార్యదర్శి: కిరణ్ కుమార్
జాయింట్ సెక్రటరీ: సుస్మిత
శింగనమల తాలూకా:
అధ్యక్షుడు: నల్లప్ప
కార్యదర్శి: సుధీర్
కణేకల్ తాలూకా:
అధ్యక్షురాలు: రత్నకుమారి
కార్యదర్శి: మారుతి
ఉపాధ్యక్షుడు: రమేష్ బాబు

జిల్లా నలుమూలల నుంచి హంస అసోసియేషన్ నాయకులు, సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వైన్ షాప్‌లో షార్ట్ సర్క్యూట్.. వ్యక్తి మృతి



పరిగి మేజర్ న్యూస్: మండలంలోని కోడిగెనహళ్లి పంచాయతీ పెద్దిరెడ్డిపల్లిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పావగడ తాలూకా పలవల్లి గ్రామానికి చెందిన నితిన్ (38) పెద్దిరెడ్డిపల్లి దగ్గర వైన్ షాపులో పనిచేసుకొని అక్కడే ప్రతిరోజు లాగే శుక్రవారం రాత్రి కూడా పడుకున్నాడు అయితే షార్ట్ సర్క్యూట్ వల్ల శుక్రవారం రాత్రి మద్యం కాలిపోవడంతో బయటకి రాలేక అక్కడికక్కడే విద్యుత్ షాక్ తో కుప్పకూలిపోయాడు శనివారం ఉదయం స్థానికుల సమాచారం మేరకు వైన్ షాప్ దగ్గరకు చేరుకొని వెల్డింగ్ షాప్ ఖాజావాలితో డోర్ ని బద్దలు కొట్టిచ్చి డోర్ ని ఓపెన్ చేశారు అనంతరం మృతికి సంబంధించిన వివరాలు సేకరించుకొని భార్య సౌందర్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం బంధువులకు మృతదేహాన్ని అప్పగించి కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

# సిపిఐ శత జయంతి వేడుకలను జయప్రదం చేయండి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పి నారాయణస్వామి**



రాప్తాడు మేజర్ న్యూస్: సిపిఐ శత జయంతి వేడుకలు డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో జరుగుతాయని , ఈ జయంతి వేడుకలను సిపిఐ నాయకులు కార్యకర్తలు రైతులు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి పిలుపునిచ్చారు . శనివారం మండల కేంద్రంలో బ్రహ్మంగారి దేవాలయంలో సిపిఐ సర్వసభ్య సమావేశం నియోజకవర్గ కార్యదర్శి రమేష్ మండల కార్యదర్శి రవీంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి , జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్న తెలుగుదేశం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సూపర్ సిక్స్ పేరిట ఆరు పథకాలని హామీ ఇచ్చారు. ఆరు పథకాలలో 4 పథకాలు అరకొర గా అమలు చేసి మిగతా రెండు పథకాలకు మంగళ హారతి ఇచ్చారు. ముఖ్యంగా యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని, అలాగే స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15000 రూపాయలు ఇస్తామని, ప్రతి రైతుకు ఏటా 20 వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తామని, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని, అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమైతే కల్పించారు కానీ అందులో కూడా ఆంక్షలు విధించారు. పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ ఇలాంటి బస్సుల్లో మాత్రమే ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు. యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు అన్నారు కానీ ఇంతవరకు ఎటువంటి నోటిఫికేషన్ గానీ రాకుండా ఉంది. ఈ ఐదు సంవత్సరాలలో లెక్క ప్రకారం ఏడాదికి నాలుగు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలి కానీ ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి దాదాపు ఒకటిన్నర సంవత్సరమైనా కూడా కనీసం లక్ష ఉద్యోగాలు కూడా నోటిఫికేషన్ రాలేదు కానిస్టేబుల్ నోటిఫికేషన్,టీచర్ నోటిఫికేషన్ మాత్రం వదిలి చేతులు దులుపుకున్నారు. ఓట్లు వేయించుకొని ప్రజలు మోసం చేస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతి ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని తెలిపారు. ఈ బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న బూటకపు ఎన్కౌంటర్లను తప్పుబట్టారు. ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి రామకృష్ణ గవాయి పైన సనాతన వాది దాడికి పాల్పడిన ఘటన ఒక మచ్చుతునక గా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి రామకృష్ణ, సిపిఐ నాయకులు రామాంజనేయులు, నీళ్లపాల రామకృష్ణ,వన్నారెడ్డి, నగేష్, నరేష్ , దుర్గాప్రసాద్, శివ, శ్రీకాంత్,రాకెట్ల రాము, వరలక్ష్మితదితరులు పాల్గొన్నారు

# జనసేన పార్టీ బలోపేతంపై సమీక్ష సమావేశం



**- హాజరైన జనసేన పట్టణ అధ్యక్షుడు యశ్వంత్, జనసైనికులు**

**మడకశిర,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తుళ్లూరి అధ్యక్షతన మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం జనసేన నాయకులు పార్టీ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మడకశిర జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు యశ్వంత్, పట్టణ ఉపాధ్యక్షులు పవన్ కళ్యాణ్, గోపి, జన సైనికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తుళ్లూరి నియోజకవర్గ జనసైనికులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం నియోజకవర్గంలో గ్రామస్థాయి నుండి జనసేన పార్టీ బలోపేతానికి జనసైనికులు కృషి చేయాలని ఆయన జనసైనికులకు సూచించారు. అనంతరం నియోజకవర్గం లో జరుగుతున్నటువంటి కార్యక్రమాలు, ఇబ్బందులు అదేవిధంగా అభివృద్ధి కార్యక్రమాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తుళ్లూరి జనసైనికుల వద్ద అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో మడకశిర పట్టణ అధ్యక్షుడు యశ్వంత్ మడకశిర మండలం ఉపాధ్యక్షుడు కళ్యాణ్ కుమార్, ఉపాధ్యక్షుడు గోపి, కార్యదర్శి నాగేష్, మండల అధ్యక్షుడు శివాజీ పాల్గొన్నారు.

# కార్మిక చట్టాల అమలు కోసం 24న దేశవ్యాప్త ఆందోళనలు

**- సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో రూ.200 లక్షల కోట్లు అప్పులను చూసి. ప్రజలు నివ్వెర పోతున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం అనంతపురం జిల్లా సిపిఐ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్వాతంత్ర తర్వాత వచ్చిన ప్రధాన మంత్రులందరూ కలిసి దేశాన్ని అభివృద్ధి చేయడానికి రూ. 55 లక్షల కోట్లు అప్పులు చేస్తే 11 ఏళ్ల కిందట అధికారం చేపట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రూ. 200 లక్షల కోట్లకు అప్పు సమకూర్చాడని మండిపడ్డారు. భారత్ ఎలిగిపోతుందంటూ బిజెపి దాని అనుబంధ సంస్థలు సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 11 ఏళ్ల మోడీ పాలనంత ఏం సాధించిందో చెప్పుకోలేని దీనావస్థలో ఉన్నారన్నారు. రూపాయి విలువ నానాటికి దిగజారి పోతుంటే దేశ ప్రగతి ఎలా సాధిస్తుందని ప్రశ్నించారు. ధరలు మండిపోతున్న నిరుద్యోగ యువతీ యువకులు దీనావస్థలో ఉన్న రైతులకు కనీస మద్దతు ధర లభించకుండా నష్టాల పాలవుతున్న రైతుల గోడు వింటుంటే బాధేస్తుందన్నారు. మైనార్టీలపై రోజు దాడులు జరుగుతున్న ఎన్డీఏ ప్రభుత్వం అవేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తుందని ఆందోళన చెందారు. పుట్టపర్తిలో ఐశ్వర్యరాయ్ మానవత్వం అన్ని కులాలు సమానత్వం పై మాట్లాడితే బిజెపి దాని అనుబంధ సంస్థలు ట్రోల్ చేయడం సిగ్గు చేటన్నారు. సినీ దర్శకుడు రాజమౌళి నీ సైతం సోషల్ మీడియాలో టోల్ చేయడం ఖండించదగిన విషయం అన్నారు. అడవులను కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి నక్సల్స్ను హత్యలు చేస్తున్నారని, ఈ కోవలోనే హిడ్మా ని చంపేశారని ఆవేదన చెందారు. రామరాజ్యం కాకుండా రావణ రాజ్యంగా మారిపోయిందని ప్రజాతంత్ర వాదులంతా నక్సల్స్ ను చంపడాన్ని ఖండించాలన్నారు. ప్రజాస్వామ్య ఎన్నికల్లో గెలిచిన ప్రభుత్వాలు చర్చలకు పిలిచి ఎన్కౌంటర్లు చేయడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో రైతులు ఎక్కడ సుభిక్షంగా ఉన్నారో చెప్పాలని చంద్రబాబు ప్రభుత్వాన్ని రామకృష్ణ నిలదీశారు. అరటి రైతులు మామిడి, టమోటా, ఉల్లి, వరి ధాన్యం పండించే రైతులు దివాలా తీస్తుంటే చంద్రబాబు నాయుడు మోడీ భజన చేస్తున్నారని, మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తూ పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారని మండిపడ్డారు. విశాఖ కార్మికులను పనిచేయడం లేదని చంద్రబాబు మాట్లాడటం బాగాలేదన్నారు. రాంగ్ ట్రాక్ లో వెళ్తు పాలన సాగిస్తున్న చంద్రబాబుకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈనెల 26న కార్మికులు తమ హక్కుల కోసం చేస్తున్న పోరాటానికి.. సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ప్రకటించిందని వెల్లడించారు.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ అనంతపురం నగర మునిసిపల్ కార్పొరేషన్ అధికార పార్టీ నాయకులకు దోచుకోనేందుకు అడ్డాగా మారిందని, అభివృద్ధి చేయకుండా అధికారులు, అధికార పార్టీ నాయకులు దోచుకుంటున్నారని అనంతపురం ఎమ్మెల్యే మరియు అధికార పార్టీ నాయకులపై జగదీష్ మండిపడ్డారు. అనంతపురం నగర మునిసిపాలిటీలో జరుగుతున్న అవినీతి తార స్థాయికి చేరుకుందని నగర ప్రజలు ఏదైనా పని కోసం వస్తే లంచాలు ముట్ట చెప్పందే పనులు చేయట్లేదని అధికార పార్టీ నాయకులపైన ,అధికారులపై ఏసీబీ దాడులు నిర్వహించాలని అవినీతి అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకులు దోచుకొని దాచుకోవడమే మామూలై పోయిందన్నారు.ప్రతి కార్యక్రమానికి ఎమ్మెల్యే అనుమతి పొందాలని అధికారులే సూచిస్తున్నారన్నారు. నగర మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాయకులు అధికారులపై ఏసీబీ దాడులు నిర్వహించి, శోధాలు నిర్వహించి అవినీతిని కూకటివేళ్లతో పెకిలించాలన్నారు. అవినీతి పరులపై కఠిన చర్యలు తీసుకోకపోతే అనంతపురం నగరమునిసిపల్ కార్పొరేషన్ దివాలా తీస్తుందని జగదీష్ హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి మాట్లాడుతూ త్వరలో ఖమ్మం, అనంతపురం నగరంలో సిపిఐ శతాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించి, పార్టీ సీనియర్ నాయకులను, సానుభూతిపరులతో ఆత్మీయ కలయిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ వర్గ సభ్యులు సి.జాఫర్, సత్యసాయి జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్,అనంతపురం జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శులు చిరుతల మల్లికార్జున,జె.రాజారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. శ్రీరాములు,టి. నారాయణస్వామి, ఎ.పద్మావతిలు పాల్గొన్నారు.

## వైసీపీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం...
## కార్యకర్తలే పార్టీకి రథసారథులు : ఇన్చార్జి దీపిక



**లేపాక్షి మేజర్ న్యూస్ :** మండల పరిధిలో గల కంచి సముద్రం పంచాయతీ బసవన్నపల్లి గ్రామంలో కన్వీనర్ నిసార్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి రథసారథులు అని తెలిపారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, 2029లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కూడా వైసీపీ పార్టీని గెలిపిద్దామని కార్యకర్తలకు ఆమె తెలిపారు, నేను మీ ఇంటి ఆడబిడ్డ గా ఉంటానని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు, మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ వైసిపి పార్టీ కోటి సంతకాల సేకరణను చేస్తోందని మెడికల్ విద్యను కూడా ప్రైవేటీకరణ చేస్తే ఎలా అంటూ ఆమె ప్రశ్నించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అంజినరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, శ్రీరామిరెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చందకచర్ల శేషాద్రి గురుస్వామి ఆధ్వర్యంలో
## అయ్యప్పల పాదయాత్ర



**మడకశిర, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చందకచెర్ల గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు శనివారం శేషాద్రి గురుస్వామి ఆధ్వర్యంలో చందకచర్ల గ్రామం నుండి పావగడ లోని ప్రసిద్ధి చెందిన శనీశ్వర దేవస్థానంలోని స్వామిని దర్శించుకోవడానికి పాదయాత్ర చేపట్టారు.. ఈ సందర్భంగా శేషాద్రి గురుమూర్తి మాట్లాడుతూ, గత 14 సంవత్సరాల నుండి కార్తీక మాసం మూడవ శనివారం సందర్భంగా చందకచర్ల గ్రామం నుండి పావగడ కు పాదయాత్ర చేస్తామన్నారు. ఈ పాదయాత్రలో 14 మంది అయ్యప్ప స్వాములు 17 కిలోమీటర్లు పాదయాత్ర చేసి పావగడలోని శనీశ్వర స్వామిని శనివారం దర్శించుకున్నామన్నారు.

## భక్తాదుల స్నానపు గదుల పనుల పరిశీలన
### - ఆలయ కమిటీ చైర్మన్ నరసే గౌడ్, తెదేపా నాయకులు.



**మడకశిర, రూరల్ న్యూస్:** ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రత్యేక చొరవతో మండల పరిధిలోని జిల్లెడగుంట,భక్తరహళ్లి జాతరకు వచ్చే భక్తాదులకు ఇబ్బందులకు గురికాకుండా నూతనంగా ఏర్పాటు చేస్తున్న స్నానపు గదులు, సులబ్ కాంప్లెక్స్ ల నిర్మాణపు పనులను శనివారం ఆలయ కమిటీ చైర్మన్ నరసే గౌడ్ నాయకులతో కలిసి పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ రమేష్, టీడీపీ సీనియర్ నాయకులు వడ్డే రఘురామ్, గ్రామ పంచాయితీ అధ్యక్షులు నాగేంద్రప్ప, స్థానిక కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు వైద్య పరీక్షలు

**నార్పల మేజర్ న్యూస్** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం డాక్టర్ యమీమా భూషణ్ ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గైనకాలజిస్ట్ డాక్టర్ చంద్రకళ గర్భిణీ మహిళలకు స్కానింగ్ పరీక్షలను చేసారు. అలాగే గర్భిణీ మహిళల యొక్క రక్తపోటును, వారి తూకాలను పరిశీలించారు. అనంతరం గర్భిణీ మహిళలకు ఆహారం పట్ల తీసుకోవలన్నారు.



# మోడీ 11 ఏళ్ల పాలనలో
# రూ. 200 లక్షల కోట్ల అప్పులు

### -మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ... మైనార్టీలపై దాడులు
### - మావోయిస్టుల బూటకపు ఎన్ కౌంటర్లను ప్రజాతంత్ర వాదులందరూ వ్యతిరేకిస్తున్నారు
### - కార్మిక చట్టాల అమలు కోసం 24న దేశవ్యాప్త ఆందోళనలు
### - సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో రూ.200 లక్షల కోట్లు అప్పులను చూసి. ప్రజలు నివ్వెర పోతున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం అనంతపురం జిల్లా సిపిఐ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్వాతంత్రం తర్వాత వచ్చిన ప్రధాన మంత్రులందరూ కలిసి దేశాన్ని అభివృద్ధి చేయడానికి రూ. 55 లక్షల కోట్లు అప్పులు చేస్తే 11 ఏళ్ల కిందట అధికారం చేపట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రూ. 200 లక్షల కోట్లకు అప్పు సమకూర్చాడని మండిపడ్డారు. భారత్ ఎలిగిపోతుందంటూ బిజెపి దాని అనుబంధ సంస్థలు సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 11 ఏళ్ల మోడీ పాలనంత ఏం సాధించిందో చెప్పుకోలేని దీనావస్థలో ఉన్నారన్నారు. రూపాయి విలువ నానాటికి దిగజారి పోతుంటే దేశ ప్రగతి ఎలా సాధిస్తుందని ప్రశ్నించారు. ధరలు మండిపోతున్న నిరుద్యోగ యువతీ యువకులు దీనావస్థలో ఉన్న రైతులకు కనీస మద్దతు ధర లభించకుండా నష్టాల పాలవుతున్న రైతుల గోడు వింటుంటే బాదేస్తుందన్నారు. మైనార్టీలపై రోజు దాడులు జరుగుతున్న ఎన్డీఏ ప్రభుత్వం అవేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తుందని ఆందోళన చెందారు. పుట్టపర్తిలో ఐశ్వర్యరాయ్ మానవత్వం అన్ని కులాలు సమానత్వం పై మాట్లాడితే బిజెపి దాని అనుబంధ సంస్థలు ట్రోల్ చేయడం సిగ్గు చేటన్నారు. సినీ దర్శకుడు రాజమౌళి నీ సైతం సోషల్ మీడియాలో టోల్ చేయడం ఖండించదగిన విషయం అన్నారు. అడవులను కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి నక్సల్ను హత్యలు చేస్తున్నారని, ఈ కోవలోనే హీడ్మా ని చంపేశారని ఆవేదన చెందారు. రామరాజ్యం కాకుండా రావణ రాజ్యంగా మారిపోయిందని ప్రజాతంత్ర వాదులంతా నక్సల్స్ ను చంపడాన్ని ఖండించాలన్నారు. ప్రజాస్వామ్య ఎన్నికల్లో గెలిచిన ప్రభుత్వాలు చర్చలకు పిలిచి ఎన్కౌంటర్లు చేయడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో రైతులు ఎక్కడ సుభిక్షంగా ఉన్నారో చెప్పాలని చంద్రబాబు ప్రభుత్వాన్ని రామకృష్ణ నిలదీశారు. అరటి రైతులు మామిడి, టమోటా, ఉల్లి, వరి ధాన్యం పండించే రైతులు దివాలా తీస్తుంటే చంద్రబాబు నాయుడు మోడీ భజన చేస్తున్నారని, మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తూ పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారని మండిపడ్డారు. విశాఖ కార్మికులను పనిచేయడం లేదని చంద్రబాబు మాట్లాడటం బాగాలేదన్నారు. రాంగ్ ట్రాక్ లో వెళ్తూ పాలన సాగిస్తున్న చంద్రబాబుకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈనెల 26న కార్మికులు తమ హక్కుల కోసం చేస్తున్న పోరాటానికి.. సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ప్రకటించిందని వెల్లడించారు.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ అనంతపురం నగర మునిసిపల్ కార్పొరేషన్ అధికార పార్టీ నాయకులకు దోచుకొనేందుకు అడ్డాగా మారిందని, అభివృద్ధి చేయకుండా అధికారులు, అధికార పార్టీ నాయకులు దోచుకుంటున్నారని అనంతపురం ఎమ్మెల్యే మరియు అధికార పార్టీ నాయకులపై జగదీష్ మండిపడ్డారు. అనంతపురం నగర మునిసిపాలిటీలో జరుగుతున్న అవినీతి తార స్థాయికి చేరుకుందని నగర ప్రజలు ఏదైనా పని కోసం వస్తే లంచాలు ముట్ట చెప్పందే పనులు చేయట్లేదని అధికార పార్టీ నాయకులపైన ,అధికారులపై ఏసీబీ దాడులు నిర్వహించాలని అవినీతి అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకులు దోచుకొని దాచుకోవడమే మామూలై పోయిందన్నారు.ప్రతి కార్యక్రమానికి ఎమ్మెల్యే అనుమతి పొందాలని అధికారులే సూచిస్తున్నారన్నారు. నగర మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాయకులు అధికారులపై ఏసీబీ దాడులు నిర్వహించి, శోధాలు నిర్వహించి అవినీతిని కూకటివేళ్లతో పెకిలించాలన్నారు. అవినీతి పరులపై కఠిన చర్యలు తీసుకోకపోతే అనంతపురం నగరమునిసిపల్ కార్పొరేషన్ దివాలా తీస్తుందని జగదీష్ హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి మాట్లాడుతూ త్వరలో ఖమ్మం, అనంతపురం నగరంలో సిపిఐ శతాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించి, పార్టీ సీనియర్ నాయకులను, సానుభూతిపరులతో ఆత్మీయ కలయిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ వర్గ సభ్యులు సి.జాఫర్, సత్యసాయి జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్,అనంతపురం జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శులు చిరుతల మల్లికార్జున,జె.రాజారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. శ్రీరాములు,టి. నారాయణస్వామి, ఎ.పద్మావతిలు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం.. సిపిఎం, సీఐటీయూ నాయకులు.

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** దశాబ్దాల పోరాటం, ఎందరో త్యాగధనుల బలిదానాల కారణంగా కార్మికులు సాధించుకున్న హక్కులను, కాల రాయాలని ఆలోచనతో నూతన లేబర్ కోడ్ ప్రకటించడం జరిగిందని సిఐటియు, సిపిఎం, ఆవాజ్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. రాష్ట్ర జిల్లా నాయకులు ఆదేశాల మేరకు శనివారం స్థానిక జాతీయ రహదారిపై కేంద్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన లేబర్ కోడ్ కు నిరసనగా సిపిఎం సిఐటియు ఆవాజ్ కమిటీ నాయకులు నిరసన వ్యక్తం చేసి లేబర్ కోడ్ ప్రతులను దగ్ధం చేశారు. కార్మికులు కర్షకులు కడుపు కొడుతూ, కార్పొరేట్ సంస్థల కు ఆదాయం కల్పించడానికి, కార్మికుల హక్కులు కాలరాయడానికి కేంద్ర ప్రభుత్వం నూతన లేబర్ కోడ్ ప్రకటించిందన్నారు. లక్షలాది కార్మికుల కర్షకులు భవిష్యత్తు కోసం వాటిని సత్వరమే రద్దు చేయాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నూతన విధానం కారణంగా కార్మికులు కర్షకులు తమ న్యాయమైన హక్కులను కోల్పోయి కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మారాల్సిన పరిస్థితి నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి వెంకటేష్, కో కన్వీనర్ ముస్తఫా, ఆవాజ్ కమిటీ కార్యదర్శి బాబ్జాన్, నౌషాద్, పకీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే బాలయ్య



**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లేపాక్షి లోని మహేష్ అనే 25 ఏళ్ల యువకుడు బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతూ శుక్రవారం నాడు మృతి చెందారు, ఈ విషయాన్ని తెలుసుకున్న హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యాలయం నుంచి వారి కుటుంబానికి 50 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు, ఈ విషయమై టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఎక్కడ ఉన్నా నియోజకవర్గంలోని ప్రజల కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు , వైద్యానికి ఖర్చు చేసేసి నగదును సీఎం సహాయనిధి ద్వారా మంజూర ఎలా కృషి చేస్తామని ఆ కుటుంబానికి వారు భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ అభిలాష్, సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, ఈడిగ చంద్రశేఖర్, సిటీ ఆంజనేయులు, నాయకులు గలిబిపల్లి శివశంకర్, డిష్ మంజు, శ్రీరామప్ప, అంగడి అంజి, మూర్తి, సైపుల్ల, రవి తదితరులు పాల్గొన్నారు.

## చీకటిలో కూడేరు బస్టాండ్ జాతీయ రహదారి..
### ప్రమాదాలకు గురి అవుతున్న వాహనదారులు..



**కూడేరు మేజర్ న్యూస్:-** స్థానిక మండల కేంద్రంలోని కూడేరు యందు బస్టాండ్ జాతీయ రహదారి ఇరువైపులా విద్యుత్ లైట్లు లేక వాహనదారులు రోడ్డు వైపు నడిచేవారుకి తీవ్ర ఇబ్బందులు కు గురి అవుతున్నారు. తాసిల్దార్ కార్యాలయం నుండి, పోలీస్ స్టేషన్ వరకు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కూడేరు ప్రజలు ప్రయాణికులు వాపోతున్నారు. రాత్రి సమయంలో రోడ్డు అటువైపు ఇటువైపు వాకింగ్ చేస్తున్న ప్రజలు లైట్లు లేక ఏ వాహనము ఎక్కడ తగిలిస్తుందో అని భయము భయముగా నడిచి వెళ్లే ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారు. కావున అధికారులు వెంటనే స్పందించి బస్టాండు, జాతీయ రహదారి వెంట వీధిలైట్లు వెంటనే అమర్చువలేనని ప్రజలు కోరుతున్నారు.

## మృతురాలి కుటుం బానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేసిన వైసిపి కన్వీనర్ డీకే బాబు



**తలుపుల, మేజర్ న్యూస్ :** తలుపుల మేజర్ పంచాయితీ లోని మస్జిద్ బజార్ నందు నివాసముండే వైయ స్సార్సీపీ కార్యకర్త సిమెంట్ వలి తల్లి అనారోగ్యంతో మృతి చెందారు. వైయస్సా ర్సీపీ తలుపుల మండల కన్వీనర్ డీకే బాబు టీం సభ్యులు మృతి దేహానికి నివాళు లు అర్పిం చారు. అనంతరం డికె బాబు ఆదేశాల మేరకు రూ.10 వేలు రూపాయలు మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో మౌలా, హుస్సేన్ మియా, రహిమాన్, గంగాధర, శ్రీనాథ్, రఫీ, తది తరులు పాల్గొన్నారు.

## రేపు వాహనాల వేలం

**చిలమత్తూరు, మేజర్ న్యూస్:** చిలమత్తూరు పోలీస్ స్టేషన్ నందు గతంలో వివిధ కేసులలో పట్టుబడిన వాహ నాలను అనంతపురం డిప్యూటీ కమిషనర్ ఎక్సైజ్ ఆదేశాల మేరకు, మోటార్ సైకిళ్ళు 22, కార్స్ – 05, ఆటోలు -2 లను ఈనెల 24 న (సోమవారం) ఉద యం 10 గంటలకు చిలమత్తూరు పోలీస్ స్టేషన్ నందు వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు . వేలంపాటలో పాల్గొ నదలచిన వారు ఆధార్ కార్డు లేదా పాన్ కార్డ్ లను జిరాక్స్ తీసుకొని వేలంపాట జరిగే రోజు 3000 రూపాయలు చెల్లించి టోకెన్ పొందాలన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలి.. వైయస్సార్సిపి



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:** హిందూపురం పట్టణంలోని సప్తగిరి డిగ్రీ కళాశాలలో వైయస్సార్ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైయస్సార్ యువజన విభాగం అధ్యక్షుడు మనోజ్ (మింటు), జిల్లా ఉపాధ్యక్షుడు కదిరీశ్ మాట్లాడుతూ, మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో నడపడం సరికాదని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్య విద్యను కార్పొరేట్ చేతుల్లోకి అప్పగించడం పేద విద్యార్థుల భవిష్యత్తుపై దుష్ప్రభావం చూపుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే MS రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గారికి కృతజ్ఞతలు





**గుడిబండ మేజర్ న్యూస్:** మండలం కేంద్ర%శీ% లో తెలుగు దేశం పార్టీ మడకశిర నియోజకవర్గం 17 లో అనుబంధ కమిటీ సభ్యులు సాంస్కృతిక (కల్చరల్ )సెల్ ప్రధాన కార్యదర్శి:- సంగీత మాస్టర్ కృష్ణమూర్తి చిగతుర్పి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు:-S.నజీర్ అహ్మద్ రాళ్లపల్లి, లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి:- రంగనాథ్, దిన్నేహట్టి రైతు సంఘం ప్రధాన కార్యదర్శి:- ప్రసన్న కుమార్ మొరుబగల్. తెలుగుదేశం పార్టీ మా పై నమ్మకాన్ని ఉంచి పదవి కేటాయించిదుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతు మా వంతు కష్టపడి పార్టీని బలోపేతం చేస్తాము, అలాగే మండల కన్వీనర్ లక్ష్మి నరసప్ప ,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్,సింగల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప, లింగాయత్ వర్గ అధ్యక్షుడు దుర్గేష్,డైరెక్టర్ ప్రకాష్,మండలం ముఖ్య నాయకుల కు కార్యకర్తల కు,అనుబంధ కమిటీ సభ్యులు తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## చిగుతుర్పి గ్రామంలో వెలసిన శ్రీ రంగనాథ స్వామి వారికి వెండి ఆభరణం సమర్పణ



**గుడిబండ మేజర్ న్యూస్ :-** చిగుతుర్పి గ్రామంలో వెలిసి న శ్రీ రంగనాథ స్వామి వారికి రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ %వీ% నారాయణప్ప గారు స్వామి వారి కి "500 గ్రాములు వెండి ఆభరణం చేసేందుకు స్వామి వారి కి దానం చేశారు", శ్రీ రంగనాథ స్వామి ఆశీస్సులు నారాయణప్ప కుటుంబానికి దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటుంది, అని దేవాలయ పూజారి, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు,ఆయన కు కృతజ్ఞతలు తెలిపారు.

# రెండు శాఖల సమన్వయ లోపం

- భారీగా నష్ట పోతున్న సామా న్యులు
- ఒకరిపై ఒకరు నిందలతో కాల యాపన



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** రెండు శాఖల మధ్య లోపించిన సమ న్వయం, పర్యవేక్షణ లోపం, ఒకరిపై ఒకరు నిందలతో కాలం వెళ్ళ దీయడంతో స్థానిక వ్యాపారులు గృహ స్తులు లక్షలాది రూపాయలు నష్టపో వాల్సిన పరిస్థితి మండల కేంద్రంలో నెలకొని ఉంది. శనివారం తెల్లవారు జామున కురిసిన భారీ వర్షాల కారణంగా వరదనీరు, కాలు వలలో నిలిచిపోయిన మురుగునీరు కలిసి ఉధృతిగా ప్రవహించి స్థానిక పాత సినిమా హాల్ సమీపంలో గల బాబు అనే వ్యక్తికి చెందిన ఫ్యాన్సీ దుకా ణంలోకి ప్రవేశించడం తో లక్షలాది రుపాయలు ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితులు వాపో యారు.గతంలో సైతం మురుగునీరు వరద నీరు ఉద్ధతిగా ప్రవహించడంతో గోపి అనే వ్యక్తికి చెందిన దుకాణంలో నీరు ప్రవేశించి లక్షలాది రూపాయలు ఆస్తి కోల్పోవడం జరిగింది. మండల కేంద్రంలోని జాతీయ రహదారి ఇరువైపులా గత ఆరు నెలలుగా మురుగు కాలువ నిర్మాణం చేప ట్టడం జరిగింది. మురుగు కాలువలు నిర్మిస్తున్న ప్రాంతంలో అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగిం చక, స్తంభాల సమీ పాన పనులు చేపట్టగా, ఇరువైపులా మురుగు కాలువలు నిర్మించడం జరిగింది. తద్వారా కాలువలోని మురుగునీరు పేరు కొనిపోవడం వరదనీ రు వచ్చిన సమయం లో రెండు కలసి ఉధృతిగా ప్రవహించి సమీపానగల దుకాణాలు, ఇళ్లలోకి ప్రవేశించడం వలన లక్షలాది రూపాయలు కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోయారు. ఇటు వంటి సంఘటనలు పలు దఫాలు జరిగిన సంబంధిత అధికా రులు వాటిని పరిష్కారానికి చర్యలు చేపట్టకపోవడం ఒక శాఖపై ఒకరు నిందలు వేసుకోవడంతో కాలయాపన జరుగు తోందని తద్వారా సామాన్యులైన తాము నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొందని గ్రామస్తులు తెలిపారు. ఏదేని నిర్మాణం చేప ట్టిన అక్కడి పరిస్థి తులు, అదనంగా చేయాల్సిన పనులపై ఒక ప్రణాళిక రూపొం దించడం, విద్యుత్ స్తంభాలు, రహదా రులు ఉన్న స్థలాలను గుర్తించడం వాటికి ప్రత్యామ్నాయంగా పనులు చేపట్టడం రివాజు, వాటి మేరకే ప్రణాళికలు రూపొం దించడం అడ్డు ఉన్న వాటి తొలగించడానికి ముందస్తు సమాచా రాన్ని సంబంధిత శాఖ అధికారులకు తెలియ జేయాల్సిన అవసరం ఉంది. కాగా ఎటు వంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా చేపట్టిన కాలువల నిర్మాణం కారణంగా కాలువలు నిర్మిస్తున్న స్థలంలో ఉన్న విద్యుత్ స్తంభా లను తొలగించక కాలువ నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది. తద్వారా విద్యుత్ స్తంభాలు ఉన్న ప్రాం తంలో పనులు ఆగి పోవడం మురుగునీరు వరద నీరు చేరడంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులకు గురికా వాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. ఈ విషయమై విద్యుత్ శాఖ అధికారులు వివరణ కోరగా మురుగు కాలువ నిర్మాణ ప్రాంతంలో రహదారికి సమీపాన గతంలో విద్యు స్తంభాలను ఏర్పాటు చేయడం జరిగిందని, కాలువల నిర్మాణం కారణంగా 25 విద్యుత్ స్తంభాలను తరలించాల్సి ఉందని, వాటి తరలింపుకు అవసరమయ్యే ఎస్టిమేషన్లను ఇవ్వా ల్సి ఉండగా సంబంధిత కాంట్రాక్టర్ అధికారులు నేటికీ ఇవ్వకపోవడంతో తాము విద్యుత్ స్తంభాలను తొలగిం చలేని పరిస్థితి నెలకొని ఉందని వారు తెలిపారు. రెండు శాఖల సమన్వయ లోపం కారణంగా సామాన్యుల లక్షలాది రూపాయలు నష్టపో వాల్సిన పరిస్థితి ఇక్కడ నెలకొని ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికా రులు తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# లేబర్ కోడ్స్ అమలుపై కార్మిక సంఘాల ఆగ్రహం

**అనంతలో ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో జీవో ప్రతుల దహనం**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కార్మికుల హక్కులను కాలరాస్తూ.. కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ల పై జిల్లా కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. 44 కార్మిక చట్టాలను కొనసాగించాలని ఏఐటియుసి,సిఐటియు ఆధ్వర్యంలో శనివారం నగరంలోని క్లాక్ టవర్ వద్ద గెజిట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి,నాగేంద్ర కుమార్ లు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా లేబర్ కోడ్సుకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు ఆందోళనలు,సమ్మెలు నిర్వహిస్తున్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం కార్మిక వ్యతిరేకంగా వ్యవహరిస్తోందన్నారు. కార్మిక హక్కులను కాలరాసే విధంగా 44 కార్మిక చట్టాలను సవరణలు చేసి 4 లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూల ప్రభుత్వంగా బిజెపి వ్యవహరిస్తోందని మండిపడ్డారు.లేబర్ కోడ్స్ ద్వారా పనిభద్రత లేకుండా పోయిందన్నారు. అర్థాంతరంగా కంపెనీలు మూసివేసే స్వేచ్ఛ యాజమాన్యానికి లేబర్ కోడ్స్ ద్వారా కేంద్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. కార్మిక ద్రోహి నరేంద్ర మోడీ అని విమర్శించారు.బ్రిటీష్ ప్రభుత్వంతోనే పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ఈ మతోన్మాద బిజెపి ప్రభుత్వం కాలరాస్తోందని ఆరోపించారు.ఈ నెల 26 న దేశవ్యాప్తంగా కార్మిక,రైతు సంఘాలు ఆందోళనలు నిర్వహిస్తామన్నారు,తక్షణమే లేబర్ కోడ్స్ ను రద్దు చేసి కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్వీ నాయుడు,ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,నగర అధ్యక్షులు చిరంజీవి,సిఐటియు నగర అధ్యక్షులు వెంకటనారాయణ,ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు, ఏఐటియుసి నాయకులు నాగరాజు,నరేంద్ర,బాబు,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మన్నిలా రామాంజనేయులు, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# బూటకపు ఎన్ కౌంటర్లతో.. ప్రజలలో తిరుగుబాటు పరిస్థితులు

- కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో వెంటనే చర్చలు జరపాలి
- నగరంలో టవర్ క్లాక్ వద్ద వామపక్షాల నిరసన



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను.. బూటకపు ఎన్ కౌంటర్లను.. చేసి చంపుతుండడంతో.. దేశ ప్రజలలో తిరుగుబాటు చేసే పరిస్థితిలో ఏర్పడతాయని జిల్లా వామపక్ష పార్టీల నాయకులు హెచ్చరించారు. శనివారం నగరంలోని టవర్ క్లాక్ వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, ఎస్యుసిఐ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర ,సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి వేమన మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో కొన్ని రోజుల్లో దేశంలో నక్సలిజాన్ని అంతం చేస్తామని ప్రధాని నరేంద్ర మోడీ ,అమిత్ షా చెబుతున్నారని, లొంగిపోతామని పోతామని చెబుతున్న మావోయిస్టులతో చర్చలు జరపకుండా బూటకపు ఎన్కౌంటర్లు చేయడం దుర్మార్గపు చర్యని మండిపడ్డారు. కొన్ని రోజుల క్రితం హిడ్మా నివాసానికి వెళ్లి అతని తల్లితో హోం మంత్రి మాట్లాడినప్పటికీ .. తల్లి హిడ్మాని లొంగి పోవాలని తెలియజేస్తే కేంద్ర ప్రభుత్వం లొంగిపోయిన కూడా అడవులలో ఎన్కౌంటర్లలో మరణించారని చెప్పడం సరైంది కాదన్నారు. హిడ్మా ప్రభుత్వంలో అడవులలోకి తీసుకొని ఎన్కౌంటర్ చేశారని ఈ ఎన్కౌంటర్ పైన సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని పేర్కొన్నారు. లొంగిపోయిన మావోయిస్టులను కోర్టులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రద్దు చేసే ప్రభుత్వాలను అడ్డుకునేందుకు అన్ని ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు మల్లికార్జున, రాజారెడ్డి, నగర కార్యదర్శి శ్రీరాములు ,కార్యదర్శి వర్గ సభ్యులు రామకృష్ణ ,జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, రమణ ,రాజేష్, సంతోష్ కుమార్, కుల్లాయి స్వామి, చిరంజీవి ,నగర సహాయ కార్యదర్శి కృష్ణుడు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డంనాగేపల్లిలో గ్రామసభ



**నార్పల మేజర్ న్యూస్:** నార్పల మండలంలోని ఎంపీడీవో మమతాదేవి ఆదేశాల మేరకు గడ్డంనాగేపల్లి గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ నాగన్న ఆధ్వరంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో టెక్నికల్ అసిస్టెంట్ సురేంద్రబాబు, పంచాయతీ కార్యదర్శి సాయినాథ్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మి పాల్గొని. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న మార్పు చేర్పుల గురించి, ఈ కేవైసీ, జాబ్ కార్డ్ తదితర అంశాలపై ప్రజలకు తెలియజేశారు. గ్రామసభలో బూత్ ఇంచార్జ్ ప్రసాద్ .గ్రామ కార్యదర్శి రమేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపీడీవో గా షేక్షావలి పదోన్నతి కల్పించి ఉత్తర్వులు జారీ



**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 22:** డిప్యూటీ ఎంపీడీవో గా షేక్షావలి ను నియమిస్తూ జి ఎస్ డబ్ల్యూ ఎస్ ఉత్తర్వులను విడుదల చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతి కల్పిస్తూ అనంతపురం జిల్లాకు ఆయనను నియమించారు. పంచాయతీరాజ్ శాఖ నేతృత్వంలో ఉన్న వారిని పదోన్నతి కల్పిస్తూ వారికి డిప్యూటీ ఎంపీడీవోలుగా ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## అంత్యక్రియలకు రూ.5వేలు అందజేసిన ఆల్ ఇండియా బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరాములు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని రజక కాలనీలో యువకుడు సాయి గోవింద్ ఆకస్మిక మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరాములు సాయి గోవింద నివాసానికి వెళ్లి.. కుటుంబ సభ్యులను పరామర్శించి.. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం రూ. 5 వేలు ను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ భీమ్ సేన వ్యవస్థాపకులు జై భీమ్ రామాంజినేయులు, గుంతకల్ నియోజకవర్గం అధ్యక్షులు సురేష్, మారుతి ప్రసాద్, కాలనీ నివాసులు అక్కులప్ప, కాలనీ అధ్యక్షులు నందా, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



**మడకశిర, మేజర్ న్యూస్:** సత్య సాయిబాబా శతజయంతి వేడుకలలో భాగంగా పుట్టపర్తికి వచ్చిన భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణను శనివారం ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు ఎమ్మెస్ రాజు పుట్టపర్తి విమానాశ్రయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఉపరాష్ట్రపతి రాధాకృష్ణకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పుష్పగుచ్ఛం అందచేసి ఘనంగా స్వాగతం పలికారు.

## ఘనంగా ఎమ్మెల్యే సోదరుడు పుట్టినరోజు వేడుకలు

### - పాల్గొన్న వాల్మీకి సేవా దళ్ సంఘం నాయకులు



**గుంతకల్లు మేజర్ న్యూస్:** గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు దేవరగట్టు ఆలయ చైర్మన్ శ్రీనివాసులు ఆలూరు పట్టణం నందు శనివారం పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వాల్మీకి సేవాదళ్ సంఘ నాయకులు బుల్లెట్ లింగమయ్య, పుష్ప నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోదరుడు శ్రీనివాసుల తో కేక్ కటింగ్ తో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నారాయణ మృతికి కారణమైన వారిని సస్పెండ్ చేయాలి..

### - టిడిపి కౌన్సిలర్లు డిమాండ్



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** నారాయణ మృతికి కారణమైన వారి ని సస్పెండ్ చేయాలి అని టిడిపి కౌన్సిలర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ.. పెద్దపప్పూరు మండలం పరిధిలోని సోమనపల్లి గ్రామానికి చెందిన నారాయణ 2021లో జరిగినలాకప్ డెత్ పై శుక్రవారం విచారణ జరిగింది. కేసు విచారణ కోసం ప్రత్యేక అధికారి అనంతపురం డీస్పీ శ్రీనివాసులు ను ఉన్నత అధికారులు నియమిచారు.నారాయణ భార్య వెంకట లక్ష్మమ్మ కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే తన భర్త మృతి పై ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డికి ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో ఎమ్మెల్యే జేసీ నారాయణ కుటుంబానికి న్యాయం చేయడం కోసం జరిగిన అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందన్నారు. అలాగే హోం శాఖ మంత్రి అనిత, డీజిపి ని కలిసి విచారణ జరపాలని కోరడం జరిగిందన్నారు.ఈ మేరకు శుక్రవారం నారాయణ స్వగ్రామం సోమనపల్లిలో శుక్రవారం అనంతపురం డిఎస్పి శ్రీనివాసులు ఘటనా స్థలంలో వివరాలు సేకరించారు. మృతుడు నారాయణ భార్య వెంకట్ లక్ష్మమ్మ తన భర్త చావుకు డీఎస్పీ చైతన్య, ఎస్సై గౌస్ కారణమని మీడియా ముఖంగా వెల్లడించడం జరిగింది అన్నారు.కేసు తప్పుదోవ పట్టించడానికి ఎస్సై గౌస్ విచారణలో తన పేరు ప్రస్తావించకూడదని కుటుంబీకులను ఫోన్ ద్వారా భయభ్రాంతులకు గురు చేస్తున్నాడని అన్నారు. గత ప్రభుత్వంలో ఎస్సైగౌస్ తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్, పెద్ద పప్పు పోలీస్ స్టేషన్ నందు ఎస్సైగా విధులు నిర్వహించారని అన్నారు. అప్పట్లో ఎమ్మెల్యే ఉన్న కేతిరెడ్డి పెద్దారెడ్డికి తొత్తుగా వ్యవహరిస్తూ టిడిపి నాయకుల పై అక్రమ కేసులు బనాయించి అరాచకాలు సృష్టించాడని ఆరోపించారు. నారాయణ మృతి పై విచారణ పూర్తయ్యే వరకు ఎస్సై గౌస్ ను వి ఆర్ లో ఉంచాలని ఉన్నత అధికారులను కోరారు. విచారణ అనంతరం సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే నారాయణ కుటుంబీకుల తో కలిసి గార్లదిన్నె పోలీస్ స్టేషన్ ఎదుట కౌన్సిలర్లతో కలిసి ధర్నాకు దిగుతామని తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ ఇప్పేరు గ్రామపంచాయతీ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాలతో కమిటీ ఎన్నిక



**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండలంఇప్పేరు గ్రామపంచాయతీ పరిధిలోని, పి నాగిరెడ్డిపల్లి, అంతర గంగా, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాలమేరకు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి సూచన మేరకుగ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ గ్రామపంచాయతీ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినది. గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా కె. ఎర్రి స్వామి, ఉపాధ్యక్షులుగా జే మల్లికార్జున, ప్రధాన కార్యదర్శిగా ఎం విశ్వనాథ్, కోశాధికారిగా సి. ఎర్రి స్వామి, కార్యదర్శిగా కాశీమును ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పయ్యావుల బ్రదర్స్ ఆశీస్సులతో పార్టీని బలోపేతం చేస్తూ స్థానిక ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేసి అభ్యర్థుల గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జి శివయ్య, అల్లా బకాష్, నాగరాజు, దానిమీక, స్టోర్ డీలర్ శివ, అంతరంగగా చంద్రన్న, జి రామాంజనేయులు, బోయ ఎర్రి స్వామి, స్కూల్ కమిటీ చైర్మన్ పెద్దరాజు కురుబ వెంకటేశులు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం పోశారు

### కొన ఊపిరితో ఉన్న వ్యక్తికి పునర్జన్మ అందించిన అత్యవసర వైద్య విభాగం వైద్యులు ఎమర్జెన్సీలో ప్రాణం పోసిన వైద్యులు



**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 22:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కొన ఊపిరితో వచ్చిన నారాయణపురం గ్రామానికి చెందిన కురుబ సంగప్ప కొన ఊపిరితో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రాగా అత్యవసర వైద్య విభాగం వైద్యులు డాక్టర్ రీనా కుమారి, డాక్టర్ మహేష్, డాక్టర్ నూరుల్లా ఖాన్ లు అతనికి ప్రాణం పోశారు. పశువుల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కూడేరు మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన సంఘప్ప నగరంలోని మార్కెట్ యార్డులో పశువుల సంతకు వచ్చాడు. ఒక్కసారిగా అతని గుండె అత్యంత వేగంగా కొట్టుకోవడంతో స్పృహ తప్పి పడిపోయాడు. దీంతో గమనించిన స్థానికులు అతనిని హుటాహుటిన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. అతని పరిస్థితి విషమంగా ఉండడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న నేపథ్యాన్ని గుర్తించిన వైద్యులు అతనికి షాక్ ట్రీట్మెంట్ అందించి అతనిని సాధారణ స్థితికి తీసుకువచ్చారు. దీంతో వారి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించడంతో వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరుకున్న అనంతరం వైద్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ సరోజన ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలను అందించేందుకు వైద్యులు అందించిన సహకారం తమ కుటుంబాన్ని నిలబెట్టిందని వారు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మిషన్ శక్తి సంబల్ కార్యక్రమం




**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి మండలం పరిధిలోని సజ్జలదిన్నె గ్రామ లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తాడిపత్రి ఐసిడిఎస్ సిడిపిఓ సాజిదా బేగం ఆధ్వర్యంలో శుక్రవారం మిషన్ శక్తి సంబల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సాజిదా బేగం మాట్లాడుతూ మిషన్ శక్తి సంబల్ అనేది మహిళల భద్రత మరియు సాధికారత కోసం భారత ప్రభుత్వం ప్రారంభించిన ఒక పథకమని ఈ పథకం ద్వారా బాల్య వివాహాల నిర్మూలన, బాలల హక్కులు, పాఠశాల విద్యార్థుల డ్రాప్ అవుట్, మహిళల భద్రత కొరకు హెల్ప్ లైన్ నంబర్లు మొదలైన వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బేటి బచావో బేటి పడావో అనేది భారత ప్రభుత్వం ప్రారంభించిన ఒక పథకం అని, దీని ప్రధాన లక్ష్యం బాలికల సంక్షేమం మరియు సాధికారతను ప్రోత్సహించడం అని తెలిపారు. ఏ సమస్య వచ్చినా సంబంధిత అధికారులకు ధైర్యంగా తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా సజ్జలదిన్నె 3, మరియు టైలర్స్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ డే కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా తల్లులకు ప్రీస్కూల్ కిడ్స్, మెటీరియల్ గురించి అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రం నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఈ మాసం అంతర్జాతీయ దత్తత మాసం కనుక ఎవరైనా తమ పిల్లలను దత్తత ఇవ్వాలనుకున్న అదేవిధంగా పిల్లలను దత్తత తీసుకోవాలనుకునేవారు పాటించాల్సిన నియమాలు మరియు నిబంధనలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఉమాదేవి, లక్ష్మీదేవి, రామలక్ష్మి, అంగన్వాడి మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లులు పాల్గొన్నారు.